విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 07 ఆగస్టు 2025 8 పేజీలు

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్‌శాల వద్ద నేడు జరిగే జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నందున అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి పరిశీలించారు. సీఎం పర్యటనకు మిగతా 2 లో ...

'లూలూ'కు కేటాయింపుపై ప్రజాగ్రహం

- గవర్నర్‌పేట ఆర్టీసీ డిపో వద్ద నిరసనలు
- 137 జీవోను తక్షణమే వెనక్కు తీసుకోవాలి
- ఐక్య పౌరవేదిక నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ: నగరం నడిబొడ్డులో ఆర్టీసీకి పాతబస్టాండ్ , గవర్నర్‌పేట డిపోలకు చెందిన అతి విలువైన ఆర్టీసీ ఆస్తులను ప్రభుత్వం లీజు పేరుతో కార్పొరేట్ వ్యాపారులకు దారాదత్తం చేస్తూ విడుదల చేసిన జీవోను 137ను నిరసిస్తూ ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పాతబస్టాండ్ గవర్నర్‌పేట డిపో వద్ద నిరసన-ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉన్న అతి విలువైన ఆర్టీసీకి చెందిన పాత బస్టాండ్ స్థలాన్ని అభివృద్ధి పేరుతో లులూ గ్రూపునకు కట్టబెట్టడం సరైన విధానం కాదు అని ఇందుకు సంబందించిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవచాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును సైతం ఉల్లగిస్తూ యథేచ్ఛగా సుమారు రూ 400 కోట్లు విలువైన ఆర్టీసీకి చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని 99 సంవత్సరాలకు లీజు పేరుతో బడా వ్యాపారులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీకి చెందిన విలువైన భూములను కారుచౌకగా లులు కంపెనీకి కట్టబెట్టాదని ప్రజలందరూ సమైక్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గతంలో కూడా ఈ భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పాలని చంద్రబాబు ప్రయత్నం మిగతా 2 లో ...

3 నెలల వేతన బకాయిలు చెల్లిస్తాం

ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికుల ఆందోళనతో దిగివచ్చిన అధికారులు

సీహెచ్ కోటేశ్వరరావు వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో కిడ్నీ బాధిత మండలమైన ఏ కొండూరు ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించే ఆర్‌డబ్ల్యుయస్ మైలవరం పైలెట్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత 3 నెలలు వేతనాలు లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురైయ్యారు. వేతన బకాయిలు కోసం రెండురోజులుగా చేస్తున్న మిలిటెంట్ ఆందోళనకు ఇబ్రహీంపట్నం హెడ్ వర్కుకు సంబంధిత ఉన్నతాధికారులు, వెల్కో కంపెనీ

యాజమాన్యం కదిలివచ్చారు. ఈ ఆందోళనకు సారథ్యం వహిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వర రావు, కార్మికులతో చర్చలు నిర్వహించి కార్మికులకు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 3 నెలల వేతన బకాయిలు, పాత ఎరియర్స్ మొత్తం చెల్లించేందుకు అంగీకరించారు. ఈ మేరకు జి కోటేశ్వరరావు బుధవారం వివరాలను వెల్లడించారు. ఈ నిర్ణయం ఆర్‌డబ్ల్యుఎస్ మిగతా 2 లో ...

చివరి కాడ వరకు పొగాకు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈనెల 20 తో పొగాకు కొనుగోలు ఆపేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన విరమించుకోవాలని, చివరి కాడ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఏపీ రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతులును బలి చేయొద్దని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చివరి కాడ వరకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలు రైతులు సంఘం రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో బుధవారం చుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం దగ్గర ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ అధ్యక్షతన జరిగింది. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి పొగాకు కొనుగోలు చేసింది 20 శాతం మాత్రమే నని, మిగిలింది పూర్తిగా వెంటనే కొనుగోలు చేయాలని మిగతా 2 లో ...

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

2

డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ క్లబ్స్

- విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన
- డిజిటల్ కంటెంట్‌తో పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారం దిశగా పయనిస్తూ జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే క్రమంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఇందులో ఈగల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను కీలకపాత్ర పోషించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభమై అయిదేళ్లు అవుతున్న సందర్భంగా ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీలు, వాకథాన్‌లు, వెబినార్లు, సెమినార్లు, పోటీలు వంటివి నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 13న పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి సే నో టు డ్రగ్స్, డ్రగ్స్ వద్దు .. స్కిల్స్ ముద్దు, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972, ఈగల్ క్లబ్స్ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

సంబంధించి ప్రమాణించే మార్గాలు, వీవర్‌శాల సందర్శన, చేనేత కుటుంబాలతో సమావేశమయ్యే ప్రజా వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, డీఎస్పీలు సిహెచ్. శ్రీనివాస్, రవికుమార్, మురళీకృష్ణ, రాజా రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ కె.కృష్ణారెడ్డి, జేడీ హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ రాజ రావు, ఆర్ అండ్ బీ ఏఈ ఎం.అరుణ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ బిమల్ కుమార్, మంగళగిరి తహశీల్దారు దినేష్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

3 నెలల వేతన బకాయిలు చెల్లిస్తాం

కార్మికుల ఘన విజయంగా అభివర్ణించారు. నిత్యం 4,5 లక్షల మంది ప్రజలకు కృష్ణానది నుండి త్రాగు నీరందించే ఈ ప్రాజెక్టు పనులు రెండురోజులుగా నిలిచిపోవడంతో, ప్రజలు, అన్నీ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కదిలిరావడంతో హెడ్‌వర్క్స్ ప్రాంతంలో కొంత ఉద్రిక్తవాతావరణం నెలకొందన్నారు. అయినప్పటికీ యూనియన్ నాయకులు, అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. యూనియన్ నాయకులు జి రాము, శ్రీమన్నారాయణ, ఎన్‌వి కృష్ణ, షేక్ సుభానీ, జి జమలయ్య, పివి శివ, జి సురేష్, శీతయ్య, పి కృష్ణ బాబురావులతో పాటు కార్మికులందరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ క్లబ్స్

ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాద్రేవు కామరాజు, ఏసీపీలు కె.వెంకటేశ్వరరావు, కె.లతాకుమారి, ఈగల్ ఎస్ఐ ఎం.వీరాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చివరి కాడ వరకు పొగాకు కొనుగోలు చేయాలి

లేని పక్షంలో పొగాకు రైతులు ఆందోళనకు సిద్ధమవుతారని హెచ్చరిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ రైతులకు చెప్పిన మాట ప్రకారం క్వింటాలుకు రూ.12 వేల రూపాయల ధర వేయకుండా 9వేలు, 6 వేలు మాత్రమే వేయటమే కాకుండా ఎక్కువ శాతం పనికి రాదని తిప్పి పంపడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ కంపెనీతో కుమ్మక్కయి బయర్లు రేటు కుదించేటమే కాకుండా తిప్పి పంపడం వలన ప్రైవేట్ కంపెనీలు కాచుకొని అతి తక్కువ రేట్ కి కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఏపీ కౌలురైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు కొనుగోలు చేసిన రైతులకి ఒక్క రూపాయి కూడా జమ చేయలేదన్నారు. ఎక్కువ శాతం కౌలు రైతులే ఉన్నారన్నారు. పొగాకు కొనుగోలు కేంద్రాల్లో అవినీతి, లంచాలతో కూడా నడుపుతున్నారని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కొనుగోలు చేయాల్సిన పొగాకు మొత్తాన్ని 12 వేల రూపాయలకి కొనుగోలు చేస్తేనే పొగాకు రైతులు నిలబడతారని లేనిపక్షంలో అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమడ సంఘం నాయకులు కొల్లా రాజామోహన్, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణమూర్తి, సంధ్యాల జిల్లా రైతు నాయకులు వెంకటేశ్వర గౌడ్, రైతు సంఘం నాయకులు కొల్లి రంగారెడ్డి, ఏరువాక రైతు కూలీ సంఘం నాయకులు పాడిబండ్ల కోటేశ్వరరావు, బాపట్ల జిల్లా రైతు నాయకులు బండి శంకరయ్య, రైతు, కౌలు రైతు సంఘం నాయకులు, బిక్కి శ్రీనివాసరావు, కొండయ్య, శ్రీకాంత్ ,బి. రామకృష్ణ, కొత్త వెంకటశివరావు, సాంబశివరావు, ఇమ్మడి రామారావు, రంగా తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించిన సవరణ ఉత్తర్వులు జారీ మేరకు వీఎంసీ పరిధిలోని అనధికారిక లే అవుట్లు, ప్లాట్లును క్రమబద్ధీకరించుకున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ పథకం క్రింద ఈనెల 30వ తేదీ వరకు వేసిన అనధికార లే-అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14శాతం ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించటం జరిగినదని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తు ప్రక్రియను తెలిపారు. లైసెన్సు సర్వేయర్, ఇంజినీర్లు, ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్(నాన్-లే-అవుట్)లో ఉన్న మీ స్థలానికి ప్లాన్లు తయారు చేయించుకుని, అపరాధ రుసుంలో 50 శాతం లేదా కనిష్టం రూ.10వేలు చెల్లించాలని తెలిపారు. ఈ ఏడాది జూలై 26 నుండి 90 రోజులలోపు అక్టోబర్ 24వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ సిబ్బంది తనిఖీ తర్వాత మిగిలిన రుసుములు, 14శాతం ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని, ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు దారులు బాలన్స్ ఫీజులు డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు.

'లూలూ'కు కేటాయింపుపై ప్రజాగ్రహం

చేసినప్పటికీ ఉద్యోగ సంఘాలు, వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆందోళనతో వెనక్కి తగ్గక తప్పలేదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక షాపింగ్ మాల్స్ ఉన్న ఏ షాపింగ్ మాల్ కు లేని విధముగా లులూ కు మాత్రమే ప్రభుత్వ స్థలాలను ఇవ్వడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి ? ఇందులో ఎవరి లాభం ఎంత అని ప్రశ్నించారు. సీపీఎం నాయకులు సీ.హెచ్.బాబురావు, కాశీనాథ్, సిఐటియూ నాయకులు నరసింగరావు లు మాట్లాడుతూ లులూ వాటి బడా షాపింగ్ మాల్స్ నగరంలో అడుగుపెడితే ఇప్పటికే ఉన్న చిన్న, మధ్యతరహా వ్యాపారాలు మూసుకోవాల్సి పరిస్థితి ఏర్పడి తద్వారా అనేక మంది ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేసారు ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యం ప్రజలకి మెరుగైన రవాణా సౌకర్యాలను అందిస్తూ ప్రజా జీవితంలో మమేకమైన ప్రభుత్వరంగ సంస్థ అయినా ఆర్టీసీ కి చెందిన ఆస్తులను ప్రజా అవసరాలకు కాకుండా ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పే ప్రయత్నాలు దుర్మార్గమైన చర్య అని దీనిపై ప్రభుత్వంపై పోరాటానికి అన్ని సంఘాలను కలుపుకొని సంస్థ పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, ఏఐటీయూసీ అధ్యక్షకార్యదర్శులు కె.ఆర్. ఆంజనేయులు, మూలి సాంబశివరావు, డి.వి.రమణబాబు, ఎస్.కె. నజీర్,దోనేపూడి సూరిబాబు, సింగరాజు సాంబశివరావు, కంచర్ల భార్గవ్, మహిళా సమాఖ్య నాయకులు పంచాదర్ల దుర్గాంబ, బంకా ఝాన్సీ లక్ష్మి, చింతాడ పార్వతి, మూలి ఇందిరా, నీలపు భాగ్యలక్ష్మి, సిహెచ్ అనిత, దర్శనం పుష్పావతి తదితరులతోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

విశాలాంధ్ర-గుడివాడ/గన్నవరం : పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన తన సిబ్బందితో బుధవారం గుడివాడ, గన్నవరం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్‌రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.శివరాంప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిఈఓ పివిజె రామారావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు పి.ఎల్ నరసమాంబ, అంగన్వాడి సూపర్వైజర్లు బి.కే.డి భవాని, జయంతి, కే.నాగజ్యోతి, సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం కాంట్రిబ్యూషన్‌తో కాలనీ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు మేరకు వీఎంసీ సీఎంవోహెచ్ డాక్టర్ కె.అర్జునరావు నగరంలోని వివిధ రెసిడెన్షియల్ అసోసియేషన్లు, హోటల్స్, స్కూల్స్, హాస్పిటల్స్, రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లు, చికెన్ మటన్ స్టాల్స్ ఆయా అసోసియేషన్లతో స్థానిక వీఎంసీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ తమ కాలనీని 50శాతం కాంట్రిబ్యూషన్ కాలనీగా ఏర్పాటు చేసుకోవాలని, దానివల్ల ఆ కాలనీకు అవసరమయిన పారిశుధ్య వర్కర్లు జీతం 50శాతం నగరపాలక సంస్థ, సంబందిత కాలనీ వారు చెల్లించే విదంగా ఎంఓయు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నగరంలో ఈ రకంగా నాలుగు కాలనీలు ఏర్పాటు చేసుకున్నాయని, మిగతా కాలనీ కూడా అదే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కంట్రిబ్యూషన్ అమలు చేస్తున్న కాలనీలు ప్రస్తుతం 50శాతం వేతనం ప్రతి నెల 5వ తారీఖులోపు వర్కర్ల

నెల జీతాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏఎంహెచ్‌వోలు డా.అన్నపూర్ణ, డా.బాబు శ్రీనివాస్, డా.గోపాలకృష్ణనాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి, బయాలజిస్ట్ కామేశ్వరరావు శానిటరీ సూపర్వైజర్లు, ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి

ఆనం రామనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధాన దేవాలయాల ఎన్ఎంఆర్ పే స్కేల్ ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు ఎన్వి.రమణ ఆధ్వర్యంలో బుధవారం మంత్రిని కలిసి కాంట్రాక్టు బేసెస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. దీనికి మంత్రి రామనారాయణ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీని పై మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ కూడా త్వరలోనే కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు మాకొద్దు

సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర- కంకిపాడు : వామపక్ష, ప్రజాసంఘాల రాష్ట్ర ఐక్యవేదిక పిలుపులో భాగంగా మండలంలోని ఉప్పులూరు గ్రామంలో వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కరెంట్ సబ్‌స్టేషన్ వద్ద పెంచిన కరెంట్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు బిగించినకు వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. 2022-23, 23-24వ సంవత్సరాల కరెంట్ బిల్లులు చెల్లించినా, పెరిగిన సబ్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం అన్యాయమని, గతంలో చేసిన కరెంట్ ఉద్యమంలో ముగ్గురిని కాల్పుల ద్వారా బలిగొన్నారన్నారు. ఇప్పుడు ఆదే పరిస్థితిని తీసుకువచ్చారు. రాష్ట్రాన్ని మరో జలియన్ వాలాబాగ్ చేయవద్దని లైన్‌మన్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతురాజు నాగేశ్వరరావు, కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు పంచకర్ల రంగారావు, సీఐటీయూ నాయకులు సిహెచ్ రెడ్డయ్య, వీ రమేష్, ఎం చంటి, మురళీ, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

నిజమైన వ్యాయామ అభ్యర్థులకు

న్యాయం చేయండి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్న ఉద్దేశంతో మెగా డీఎస్సీ 2025 నిర్వహించడం జరిగిందని అయితే ఇందులో వ్యాయామ విద్యా శిక్షణ తీసుకోకుండా కొంతమంది డైరెక్టుగా ఎగ్జామ్ రాసి సర్టిఫికెట్ తెచ్చుకున్నారని అటువంటి వారిని గుర్తించేందుకు ప్రభుత్వం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో పాటు మరలా ఫిజికల్స్ పరీక్షలు కూడా నిర్వహించి నిజమైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యా పోరాట సమితి (ఏఐటీయుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. దేవేందర్ గౌడ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎక్కువ గా ఆటలు మీద ద్యాస ఉంటుంది, చదువు మీద తక్కుగా ఉంటుంది కానీ ఈ డియస్సి లో స్పోర్ట్స్ పర్సన్ కంటే అన్ స్పోర్ట్స్ పర్సన్ కి ఉపయోగపడేలా సిలబస్ ఉంది దీని వలన స్పోర్ట్స్ పర్సన్స్ జాబ్స్ అనేవి తక్కువ గా వస్తున్నాయి అన్నారు. కొందరికి అకౌంట్‌లో శాలరీ క్రెడిట్ అవుతుంది. బీపీఈడీ చేస్తూ ప్రైవేట్ పాఠశాలలో జాబ్ చేస్తున్న వారిని గుర్తించ వచ్చు డిఈఓతో విచారణ చేసి, రెగ్యులర్‌గా ట్రైనింగ్ చేసిన వ్యాయామ ఉపాధ్యాయుని ఎన్నుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కమల్, శ్రీనివాసులు, లక్ష్మి, గోపిచంద్, పాల్గొన్నారు

పెట్రోల్ బంకులో ఆర్డీఓ తనిఖీ

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురి విస్సన్న పేటలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన రహదారిలో కొనసాగుతున్న పెట్రోలుబంకును పరిశీలించారు. వినియోగదారులకు లభించాల్సిన సేవలు పూర్తిస్థాయిలో అందకపోవటం, బంకు పరిసరాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయకపోవటం, ఇష్టానుసారం క్యూలైన్ గ్యాలరీలు కట్టి, వాహనదారులను ఇబ్బందులకు గురి చేయటం తదితర విషయాలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, డిప్యూటీ తహశీల్దారు శివనాగరాజు, ఆర్ఐ సుజాత ఉన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో పోలీసులు కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ కాలనీలో బుధవారం తెల్లవారుజాము నుండి డీఎస్పీ ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ధీరజ్ వినీల్ మాట్లాడుతూ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో పోలీసు కార్డెన్ సెర్చ్ నిర్వహించడం వల్ల కొత్త వచ్చిన వారిని గుర్తించి వారి వద్ద నుండి సమాచరం సేకరిచండ జరిగిందన్నారు. గుర్తింపు పత్రాలు లేని 25 బైక్‌లను స్వాధీనం చేసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో 3 సిఐలు 9 మంది ఎస్ఐలు 70 మంది సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బందరు డీఎస్పీ సిహెచ్. రాజు ఆధ్వర్యంలో బుధవారం పట్టణ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది కలిసి ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగీసుపేట కాలనీలో కార్డెన్ సెర్చ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో దృవపత్రాలు లేని 30 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజు మాట్లాడుతూ ప్రజలకు సమాజంలో శాంతిభద్రతలు చూసే బాధ్యత పోలీసులది మాత్రమే కాదని ప్రతి పౌరుడు బాధ్యతని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తును గురించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనకుదురు పేట ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, ఆర్ పేట ఇన్స్పెక్టర్ ఏసోబు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆప్కాస్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, కాంట్రాక్టు కార్మికులందరికీ కూడా కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పాతబస్తీ 49వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాడి పైడియ్య, బుద్దె రాజా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటి కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా పారిశుధ్య కార్మికులకు చాలీచాలని వేతనం చెల్లిస్తున్నారన్నారు. కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, గౌరవాధ్యక్షులు జక్కీ జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు పగిడికత్తుల రాము, బి.రామకృష్ణ, మురుగేషన్ రాము తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావునగర్ కాలనీలో పోలీసులు బుధవారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. చల్లపల్లి, అవనిగడ్డ సీఐలు కె.ఈశ్వరరావు, యువకుమార్, సబ్డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పిఎస్ వి.సు బ్రహ్మణ్యం, సత్యనారాయణ, ప్రతాపరెడ్డి, శ్రీనివాసరావు, రాజేష్, చాణక్య పీఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్సీ, పీసీలు సిబ్బంది పాల్గొన్నారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచీ కార్డన్ సెర్చ్ కొనసాగింది. ఇంటింటికీ వెళ్లి నివాసితుల వివరాలు సేకరించి, గుర్తింపుకార్డులు పరిశీలించటం, వాహనాలు ఉంటే సంబంధిత రికార్డులను పరిశీలించారు. పోలీసుల తనిఖీ సమయంలో ఎటువంటి రికార్డులు చూపని వాహనాలను సీజ్ చేశారు. 46 బైక్లు, ఒక ఆటోను సీజ్చసినట్లు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు తెలిపారు. కాలనీలో మరో ప్రాంతంలో కార్డన్ సెర్చ్ ప్రక్రియ మరోసారి కొనసాగుతుందని ఆయన చెప్పారు.

నానో ఎరువులతో అన్నదాతలకు అవగాహన పెంచండి

విశాలాంధ్ర-విజయవాడ: విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలని పంట నాణ్యత, ఉత్పత్తిని పెంచడంతో పాటు డబ్బును, సమయాన్ని ఆదా చేసే నానో ఎరువులుపై అన్నదాతలకు సమన్వయ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఏపీ మార్క్‌ఫెడ్ ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించిన వివిధ పంటల కనీస మద్దతు ధరలు, ఏపీ మార్క్‌ఫెడ్ రైతులకు అందిస్తున్న సేవలు, సీఎం ఎయిడ్, సీఎం యాప్, మార్క్ రే ఈ-ఆక్షన్ ప్లాట్‌ఫామ్ తదితర వివరాలతో రూపొందించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన Piramal Finance Ltd (Formally knowned as Piramal Capital and Housing Finance Ltd) విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

కృష్ణాజిల్లా, మచిలీపట్నం కాపురస్తులైన కనపర్తి (లేటు) వీరయ్య గారి కుమారుడు 1) కనపర్తి నాగమల్లేశ్వరరావు, వీరి కుమారులు 2) కనపర్తి వీరబాబు, 3)కనపర్తి కృష్ణప్రసాద్, మరియు కనపర్తి నాగమల్లేశ్వరరావు గారి కుమార్తె అయిన ఆరిగ లక్ష్మణరావు గారి భార్య 4) ఆరిగ గంగ అనువారలలో 1వవారికి తండ్రిగారున్నూ, 2,3,4 వారలకు తాతగారున్నూ, అయిన కనపర్తి వీరయ్య గారికి వారి తల్లిదండ్రుల మరణానంతనం సంక్రమించినట్టి షెడ్యూలాస్తులను వారు అనుభవించుచూ ఇంటస్టేట్గా పరమపదించగా వారి మరణానంతరం వారి వారసులైన పైవారలకు సంక్రమించబడీ, షెడ్యూలాస్తులు వారలు స్వాధీనపరచుకొని, జాయింటుగా అనుభవించుచూ సదరు ఆస్తులను విభాగములు చేసుకొని, ది.11-04-2017వ తేదీన పారీఖత్తు దస్తావేజు వ్రాసుకొని, మచిలీపట్నం సబ్ రిజిష్టారు వారి ఆఫీసులో 1వ పుస్తకం.ద.నెం.1970/2017రుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎవరి వాటాకు రాబడిన ఆస్తులను ఆయావారలు సమస్త హక్కులతో అనుభవించుచున్నారు. కావున కనపర్తి వీరయ్యగారికి పై వారలు మాత్రమే వారసులుగా ఉన్నారని పై వారలు మినహా ఇంకెవ్వరూ వారసులు లేరని ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడ మైనది. సదరు విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల ఈప్రకటన తేదీనుండి 14 రోజులలోపుగా తమ అభ్యంతరములను ఈ క్రింది చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియచేయగలరు. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింట్సు బైండు చేయజాలవు.

ఎ-షెడ్యూలు : కనపర్తి నాగమల్లేశ్వరరావు, కనపర్తి కృష్ణ ప్రసాద్ గారల వాటాకు రాబడిన వాటా ఆస్తి వివరం : కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిష్టారు వారి యిలాకా, మచిలీపట్నం టౌన్, శివగంగలోనిది మునిసిపల్ వార్డు నెం. 1, డోరు నెం. 1/144-34రుకు చెందినటువంటివిన్నీ, యిందుతో జతపరచిన ప్లాన్ దాఖలా ఎ-మార్కుగా చూపబడిన చ.గ.242-65లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు : నాగిశెట్టి శివరామకృష్ణ గారి ప్రహరీగోడ స్థలము అ.31-8లు, దక్షిణం : దిగువ బి-షెడ్యూలాస్తి. అ.75-6లు, పడమర : మునిసిపల్ రోడ్డు అ.26-0లు, ఉత్తరం : కనపర్తి శివశంకరరావు వగైరాల ఆస్తి. అ.76-0లు

బి-షెడ్యూలు : కనపర్తి నాగమల్లేశ్వరరావు, కనపర్తి వీరబాబు గారి వాటాకు రాబడిన వాటా ఆస్తి వివరం : కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిష్టారు వారి యిలాకా, మచిలీపట్నం టౌన్, శివగంగలోనిది మునిసిపల్ వార్డు నెం. 1, డోరు నెం. 1/144 - 34రుకు చెందినటువంటివిన్నీ, యిందుతో జతపరచిన ప్లాన్ దాఖలా బి-మార్కుగా చూపబడిన చ.గ.273-82లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి ఆర్.సి.సి, కప్పుగల డాబా ఇంటికి హద్దులు : (బందరు వెస్ట్ పోర్షన్, మునిసిపల్ లిమిట్స్ లోపల, ఆర్.ఎస్.నె.224) తూర్పు : నాగిశెట్టి శివరామకృష్ణ గారి ప్రహరీగోడ స్థలము అ.34-0లు, దక్షిణం : నాగిశెట్టి రామ కోటేశ్వరరావు గారి బిల్డింగు. అ.75-0లు, పడమర : మునిసిపల్ రోడ్డు. అ.31-6లు, ఉత్తరం : పై ఎ-షెడ్యూలు దాఖలా ఆస్తి. అ.75-6లు,

ఎల్.ఎస్.పవన్ కుమార్, అడ్వకేట్
డోరు నెం.31-3-4/సి-1, రామా ఫుడ్స్ పైన, సర్దార్ పటేల్ రోడ్, మారుతీనగర్, విజయవాడ-520004, యన్.టి.ఆర్.జిల్లా. ✆ 9246988678

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రజలపై కోట్లాది రూపాయల అదనపు భారం మోపుతున్న కూటమి ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ స్థానిక పెనమలూరు కొత్త వంతెన వద్ద ఉన్న విద్యుత్తు శాఖ సహాయ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారుల్ని కలిసి వినతిపత్రం అందజేశారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ గత వైకాపా హయాంలో విధించిన ట్రూ అప్ చార్జీలు రద్దు చేయకుండానే స్మార్ట్ మీటర్లు రూపంలో కోట్లాది రూపాయల అదనపు భారం మోపుతూ ఉన్నారని, దేశంలో అంబానీ, అదానీల హవా నడుస్తూ ఉందని ఆరోపించారు. తక్షణమే విద్యుత్తు చార్జీలు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మోతుకూరి అరుణ కుమార్, వీరాబత్తిన బాలస్వామి, గాలంకి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నూజివీడు వారి కోర్టులో

ఇ పి నెం. 36/2025 ఇన్
ఒ.యస్.నెం 264/2024

బిట్వీన్ :
పడకల సురేష్ బాబు .... వాది /డీ.హెచ్.అర్
మరియు
యార్లగడ్డ వెంకట కోటేశ్వర ధనలక్ష్మి .... ప్రతివాది /జె.డీ.అర్

టూ : ప్రతివాది/ జె డి ఆర్
యార్లగడ్డ వెంకట కోటేశ్వర ధనలక్ష్మి, భర్త వెంకటేశ్వరరావు వయసు 52 సంవత్సరాలు నివాసము: కాకులపాడు గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా

పై నెంబరు ఇ.పి.లో ప్రతివాది / జె.డి.ఆర్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు ఆగుటకు గాను వాయిదా ది -: **29-08-2025** వ తేదీన వున్నది. సదరు తేదీన **ఉదయం 10:30** ని॥లకు మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపు కొనగలరు లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

వి.సుధాకర్
వాది/ డిహెచ్ఆర్ తరపు న్యాయవాది, నూజివీడు
సెల్ : **6305863997**
నూజివీడు, **05-08-2025**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
ACP/Dispute. No. 38 of 2024

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kanaka Rao, Son of Anjaneyulu. .... **DISPUTANT**
And
Yarlagadda Krishna Murthy and others .... **OPPONENTS**

To :
1. **Yarlagadda Krishna Murthy (Opponent No. 1)** **S/o Y. Seetharamaiah**, Business R/o D.NO.54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.
2. **Yarlagadda Sugunamani (Opponent No. 2)** **W/o Y.krishna Murthy**, House Wife, D.NO.54-20-2/3B, House No.30, 2nd Road, Next to 8th Road, Bharathi Nagar, Subbarao Colony, Vijayawada.

Opponents No. 1 and 2)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **22-08-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-08-2025 at 11.00 A.M.** in person, failing which matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

A. Prasoon Kumar, Advocate,
D.No. 5-149/3 Sri Ramachandra Nilayam, Opposite Street to Maszid Tadigadapa Donka Road, Yanamalakuduru, VIJAYAWADA-7.
Date of Adjournment: 22-08-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
ACP/Dispute. No. 107 of 2024

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kanaka Rao, Son of Anjaneyulu. .... **DISPUTANT**
And
K Srikanth and others .... **OPPONENTS**

To :
Koneru Siva Deep, (Opponent No. 3)
S/o. K Sambasiva Rao, Business, Resident of Flat No. 302, Sri Siri Evinue, Road No. 3, Opp. NAC Kalyana Mandapam, Maruthi Corporate Street, Vijayawada-8. **Opponents No. 3)**

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **22-08-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-08-2025 at 11.00 A.M.** in person, failing which matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

A. Prasoon Kumar, Advocate,
D.No. 5-149/3 Sri Ramachandra Nilayam, Opposite Street to Maszid Tadigadapa Donka Road, Yanamalakuduru, VIJAYAWADA-7.
Date of Adjournment: 22-08-2025

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA
ACP/Dispute. No. 142 of 2024

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kanaka Rao, Son of Anjaneyulu. .... **DISPUTANT**
And
Y.Anjaneyulu and others .... **OPPONENTS**

To :
1. **Yerrapothu Anjaneyulu, (Opposite party No. 1)** **S/o.Y.Ram babu,** Business, Resident of D.No.61-25-4/5, putta road, Eenadu colony, Opp: Current office Ramalingaswara Nagar, Vijayawada-13.
2. **Matta Naveen Babu, (Opposite party No. 3)** **S/o.M.Rajarao,** R/o 15-101, G.F-1, Vinayaka Residency, Prabhu Nagar, Poranki, Vijayawada-521137
3. **Jalliboyina Madhavarao, (Opposite party No. 5)** **S/o.J.Venkateswara Rao,** Service Department Manager, Sai Sree Gosal Communications, D.No.58-4-12/1A,Mareedu Pulla Rao Steet, Patamata, Vijayawada-10.

Opponents No. 1, 3 and 5)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **22-08-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-08-2025 at 11.00 A.M.** in person, failing which matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

A. Prasoon Kumar, Advocate,
D.No. 5-149/3 Sri Ramachandra Nilayam, Opposite Street to Maszid Tadigadapa Donka Road, Yanamalakuduru, VIJAYAWADA-7.
Date of Adjournment: 22-08-2025

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : నేటి కూటమిపాలకులు గతం మర్చిపోయి పేదలపై కరెంటు చార్జీల భారం మోపుతున్నారని, పెంచిన కరెంటు చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, హైదరాబాద్ బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమం ఏ విధంగా జరిగిందో అనంతరం తెలుగుదేశం పార్టీ చిత్తూ చిత్తుగా ఓడించిన చరిత్ర ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఉందని మరలా అదే పరిస్థితి తెచ్చుకోవద్దని వెంటనే మేల్కొని ఆదానితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకొని, ఆదానీ పేరుతో ఉన్న స్మార్ట్ మీటర్లను గృహాలకు పెట్టే ఆలోచన విరమించుకోవాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన కరెంటు చార్జీలు ఉపసంహరించుకోవాలని ఆదానితో చేసుకున్న చీకటి ఒప్పందం సెకి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల పిలుపులో భాగంగా సీపీఐ ఏ కొండూరు మండల, సీపీఎం కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మంపాడు కరెంటు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏ.ఇ.పి నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ పెంచిన భారాలు చాలవన్నట్లు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో మరో పదకొండు వేల ఐదు వందల కోట్ల భారాన్ని వినియోగదారుల పై మోపారని. వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అదానితో జగన్మోహన్ రెడ్డి చేసుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించి నాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను బిగిస్తే వాటిని ధ్వంసం చేయమని మేము అధికారంలోకి వచ్చాక ఏ రకమైనటువంటి కేసులు ఉండవని తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్‌రెడ్డి బాటలోనే పయనిస్తూ సెకి ఒప్పందాన్ని అమలు చేస్తున్నారని, ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్తు ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, పంబి మోహనరావు, ఎస్కే కరిముల్లా, దుబ్బాక శ్రీను, మేకల అశోక్, సీపీఎం సీనియర్ నాయకులు చిర్రా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : మున్సిపాలిటీలో పనిచేసే అన్ని కేటగిరీల కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం అధ్యక్షుడు తాడిపత్రి రామకృష్ణ డిమాండ్ చేశారు. అలాగే అప్కస్ విధానాన్ని కొనసాగిస్తూ మున్సిపాలిటీలో పనిచేసే ఇంజనీరింగ్, ఎలక్ట్రిషన్, వాటర్ వర్క్స్, డ్రైవర్స్, క్లాప్ డ్రైవర్స్, టెక్నీషియన్స్, పారిశుధ్య కార్మికుల అందర్నీ అప్కస్ లోనే కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఈ నెల 9న చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో సేవ్ మున్సిపల్ రౌండ్‌టేబుల్ సమావేశం తాడిపత్రి రామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, ప్రాధాన్యతను వివరించి భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో నాయకులు యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, కొలుసు వీరరాజు, సురేష్, సుగుణ భూషణ్‌రావు, రాజు, ఏఐటీయూసీ నాయకులు మోదుమూడి రామారావు, వివిధ విభాగాల నుండి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

15న నెహ్రూచౌక్‌లో అంబేద్కర్ విగ్రహా శంకుస్థాపన

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 15న ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డలోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, మాజీ సర్పంచ్ అందుగుల ఏసుపాదం డొక్కుమాల శ్రీకాంత్, గడ్డం ప్రకాష్‌దాసులతో కలసి రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళిత సంఘాలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామిని నిలబెట్టుకునేందుకు, ఈ నెల 15న అంబేద్కర్ విగ్రహాం శంకుస్థాపన అయన చేతుల మీదుగా జరుగుతుందన్నారు. దళిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-విజయవాడ: స్వచ్ఛమైన తాగునీటిని పొందడం ప్రజల హక్కు అని. జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరాలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్)పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో నీటి వనరులు, తాగునీటి సరఫరా వ్యవస్థలపై చర్చించిగుర్తించిన సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేయడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 104 ఆవాసాలకు తాగునీటిని అందించే మైలవరం సమగ్ర రక్షిత మంచినీటి (సీపీడబ్ల్యూ) పథకంతో పాటు జిల్లాలోని మొత్తం 19 సీపీడబ్ల్యూ పథకాల ద్వారా నిరంతరం తాగునీటి సరఫరాలో సమస్యలు ఎదురుకాకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, డీఈ వి.రవికుమార్, ఏఈ దయానంద్, కాంట్రాక్టర్ వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమాధుల స్థలం కేటాయించండి

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడలో క్రైస్తవులకు సమాధుల స్థలం ఏర్పాటు చేయలని కోరుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు పాస్టర్లు వినతి పత్రము అందజేశరు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో ఈ మేరకు విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు జి.శ్యామ్‌బాబు మాట్లాడుతూ క్రైస్తవులకు సమాధులలో స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాస్టర్లు అప్పికట్ల జాషువా, జి.ఏ.శేఖర్, ఇ.రత్నకర్, బి.సునీల్‌కుమార్, ఏలీషా, నాగభూషణం, యేహెజ్కేలు, కరుణకుమార్ పాల్గొన్నారు.

జావాబుదారిగా పనిచేయాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ఉద్యోగులందరూ ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం ఓ పంక్షన్ హాల్‌లో ప్రతేకంగా మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బందితో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను మరింత పారదర్శకంగా పరిష్కరించేందుకే జావాబుదారిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సిబ్బంది, పాల్గొన్నారు.

'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'

విశాలాంధ్ర, కూచిపూడి : ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొవ్వ యూనిట్ ఆధ్వర్యంలో మొవ్వ గ్రామ పంచాయతీ కార్యాలయంలో "రండి టీ తాగుతూ -మాట్లాడుకుందాం" పేరుతో యూనిట్ సమావేశం నిర్వహించారు. మొవ్వ యూనిట్‌అధ్యక్షురాలు సూరపునేనిశ్యామల(ఏ డి ఏ) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి కేవీ సోమేశ్వరరావు, కోశాధికారి జె కోటేశ్వరరావు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దమనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమ ప్రచారాన్ని గ్రామ సర్పంచ్ కొడాలి భవాని ఆధ్వర్యంలో ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి రాంబాబు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కన్వీనర్ల నియామకం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో ప్రాథమిక సహకారసంఘాల కన్వీనర్ల నియామకం చేపట్టారు. మండలంలో ఏడు సహకారసంఘాలు ఉండగా, వీటిలో తొలివిడతగా విస్సన్న పేట, పుట్రేల సంఘాలకు నియమించారు. విస్సన్నపేట ప్రాథమిక సహకారసంఘం కన్వీనర్‌గా టీడీపీకి చెందిన కంభంపాటి బద్రీనాథ్‌ను నియమించగా, పుట్రేల సహకారసంఘానికి జనసేన పార్టీకి చెందిన కస్తూరి సీతారామస్వామికి నియామకపత్రాలు అందజేశారు.

ఆరోగ్యవంతమైన పిల్లలకు బహుమతులు

విశాలాంధ్ర-కూచిపూడి : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కూచిపూడి పంచాయతీ పరిధిలోని 1వ నెంబరుకేంద్రం (అగ్రహారం)లో నాలుగు కేంద్రాల కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన ఇద్దరు చంటి పిల్లలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి, కూచిపూడి రోటరీ ఉపాధ్యక్షులు కొండవీటి అమరబాలేశ్వరరావు, కార్యకర్తలు ఎం సరస్వతి, ఆర్ నాగమణి, టి.సుజ్ఞానం, బి వీర కుమారి పాల్గొన్నారు.

నగరంలో గరుడ మార్ట్ గృహోపకరణాలు

విశాలాంధ్ర-విజయవాడ: ఇప్పటివరకు కర్ణాటకలో ఉత్పత్తి ప్రారంభించిన గరుడ మార్ట్ సేవలను ఆంధ్రప్రదేశ నందు కూడా విస్తరించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఆర్. వెంకటరమణ తెలిపారు. విజయవాడ లో బుధవారం హోటల్ నోవాటెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ ఈ డి టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి గృహోపకరణ ఉత్పత్తుల మ్యానుఫ్యాచరింగ్ యూనిట్ ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 100 కోట్లతో సత్య సాయి జిల్లాలో యూనిట్ ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా తమ ఉత్పత్తులు అందించనున్నట్లు తెలిపారు . 2017 లో గరుడ మార్ట్ ను బెంగుళూరు లో ఏర్పాటు చేశామని అక్కడి ప్రభుత్వం తమకు రెండు ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. తెలుగువాడైన తాను ఆ జిల్లా వ్యక్తి గా అక్కడ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో రాయలసీమ ప్రాంతంలో మ్యానుఫ్యాచరింగ్ యూనిట్ ను ప్రారంభిస్తున్నానని తద్వారా 500 మంది యువతకు ఉపాధి దక్కుతుందని వెల్లడించారు. అన్ని రకాలైన ఎలెక్ట్రానిక్ వస్తువులను అందించేవిధంగా ప్రణాళిక చేసినట్లు తెలిపారు.

మహిళలకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడిలో రాయనవీరకుమారి (బాధితురాలు) ఇంటికి వెళ్లిపామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధిగా రూ.20 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి వీరంకి తులసీదాస్, నాయకులు తాతాప్రభాకరరావు మురారి పూర్ణచంద్రరావు, తాతా సత్యనారాయణ(నాని), పరుచూరి సుధాకర్, జనసేన నాయకుడు రామిశెట్టిరాజీవ్ ప్రసాద్, ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ మండల శాఖ ఏ.పీ.టీ.ఎఫ్ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర, కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మొవ్వ మండల శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.వి. రామారావు సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలకు పరిశీలకునిగా జిల్లా అధ్యక్షులు ఎం సుబ్రహ్మణ్యం వ్యవహరించగా, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ కొనసాగారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఎన్నికలలో మొవ్వ మండల శాఖ అధ్యక్షులుగా బి కిషోర్‌బాబు(కాజ), ప్రధాన కార్యదర్శిగా బీ మాణిక్యాలరావు(కూచిపూడి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎండి ఇంతియాజ్, బి.నాగమల్లేశ్వరరావు, జెకవిత, జిశ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఎల్. శ్రీనివాసరావు,డి కోటేశ్వరరావు, ఆర్ . భార్గవి, జి జ్యోతి, జిల్లాకౌన్సిలర్లుగా ఎస్ ఎస్.నెహ్రూ, కేఎన్.నాగసోమేశ్వరమ్మ, జిరోహిణికుమార్, జి లావణ్య ,పి నాంచారయ్య, ఎస్.కె.కరీమున్నీసా, టిభగత్ ఎన్నికయ్యారు. ఇదే విషయాన్ని ప్రధాన కార్యదర్శి బండారు మాణిక్యాలరావు బుధవారం తెలిపారు.

ఎంఈఓ శంకర్రావుకు అభినందనలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ఎంఈఓగా నియమితులైన కె.శంకర్రావును జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎం.రమేష్ కలసి అభినందనలు తెలిపారు. సాధారణ ఉపాధ్యాయ స్థానం నుంచి ఉన్నతి పొందుతూ, విద్యాశాఖాధికారిగా పదోన్నతి పొందటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్రావుకు ఆయన ఒక మొక్కను బహుమతిగా అందజేశారు.

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజాసంఘాల ధర్నా

విశాలాంధ్ర - దుగ్గిరాల : మండలంలోని దుగ్గిరాల రైలుపేటలో ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద బుధవారం ప్రజాసంఘాలు,ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకిస్తూ ధర్నా జరిపి అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. జెట్టి బాల రాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో సర్దుబాటు చార్జీల పేరుతో ట్రూ ఆఫ్ చార్జీలతో ప్రజలపై భారాలు వస్తున్నారు. సీపీఐ నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ విద్యుత్ సాయంత్రం వేళల్లో కోతల పెడుతున్నారని, బిల్లులు అధికంగా వస్తున్నయన్నారు. ఈ కార్యక్రమంలో నడకుదురు యోగేశ్వరరావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, ఏ. పాములు, షేక్ నాగుల్ మీరా, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లా ఫుట్‌బాల్ సెలక్షన్స్

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన పేరేచర్ల గ్రౌండ్ నందు సీనియర్ బాయ్స్ కేటగిరి సంబంధించి గుంటూరు జిల్లా ఫుట్బాల్ సెలక్షన్స్ జరుగుతున్నాయని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టేట్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతికుమార్, జిల్లా సెక్రటరీ దుర్గా మోహన్ బుధవారం తెలియజేసారు. ఈ సెలక్షన్స్‌లో ఎంపిక యినవాళ్లు ఈ నెల 9న బాపట్లలో జరగబోయే నల్లమల జోన్ లీగ్ మ్యాచ్‌లో పాల్గొంటారని, అక్కడ కూడా నల్లమల జోన్ టీమ్ ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. బాపట్లలో నల్లమల జోన్ టీమ్‌కు ఎంపిక అయినా వారు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోయే సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మెన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-విశాఖపట్నంలో ఈ నెల 16,17 తేదీలలో జరగబోయే టోర్నమెంట్‌లో పాల్గొటారని క్రాంతికుమార్ తెలియజేసారు. ఈ సెలక్షన్స్‌లో పాల్గొనేవారు శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు పేరేచర్ల గ్రౌండ్‌లో (9642931771) రిపోర్ట్ చేయాలని తెలిపారు.

రైతులు ఈ పంటను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - దాచేపల్లి: ఖరీఫ్ సీజను నేపథ్యంలో రైతులు తమ పొలాల్లో పండిస్తున్న పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఏఓ కంచర్ల వెంకటేష్ కోరారు. బుధవారం ముత్యాలంపాడు గ్రామంలో పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ కంచర్ల మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేస్తేనే ప్రభుత్వ పరంగా ప్రయోజనాలు చేకూరుతాయన్నారు.అదేవిధంగా బీమా చేయించుకోవాలని పేర్కొన్నారు.

ముమ్మరంగా ఎస్టీయూ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-దాచేపల్లి: ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దాచేపల్లి మండలం అంతటా ముమ్మరంగా పూర్తి చేశారు. దీనిలో భాగంగానే బుధ వారం దాచేపల్లి, పెదగార్లపాడు ప్రాంతాల్లో ఆశాఖ ఉపాధ్యాయుల కొత్త సభ్యత్వాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్టీఎఫ్ కోశాధికారి సీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు, ఎస్టీయూ పల్నాడు జిల్లా అధ్యక్షుడు లింగిరెడ్డి వెంకట్రామిరెడ్డి, స్థానిక శాఖ ఉపాధ్యాయులు చెట్టిపోగు ఏసురత్నం, ఆతుకూరి వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస నాయక్, రమణారావు, రాజశేఖర్, సీహెచ్‌రాములు పాల్గొన్నారు.

మంత్రి నారాయణ దృష్టికి రాజధాని రైతుల సమస్యలు

విశాలాంధ్ర - తుళ్లూరు : అమరావతి ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి రాజధాని రైతుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నాయకులు తీసుకెళ్లారు. మంగళవారం రాత్రి తుళ్లూరులో జరిగిన కీలక సమావేశంలో మంత్రి నారాయణ, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ 14 ప్రధాన సమ స్యలను వివరించారు. ముఖ్యంగా ఆర్5జోన్ విషయంలో అనేక సమస్యలు ఉద్భవించాయని, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో ప్లాట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ, పూ లింగ్‌కు ఇవ్వని భూములకు సంబంధించి వచ్చిన ప్లాట్ల మార్పు నకు ప్రభుత్వం అంగీకరిస్తుందని తెలిపారు. ఆర్5 జోన్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిఆర్‌డిఏ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడుతున్న ఇద్దరు అధికారులపై రైతులు మంత్రి దృష్టికి ఫిర్యాదు చేశారు. దీనిపై మంత్రి నారాయణ సీరియస్‌గా స్పందించారు. సంబంధిత అధి కారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అవ సరమైతే బదిలీ చేయాలని కమిషనర్ కన్నబాబుకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మంత్రి నారా యణ మాట్లాడుతూ, "రైతులు ఎదుర్కొంటున్న దాదాపు అన్ని సమస్యలు దశలవారీగా పరిష్కరి స్తామని, ప్రభుత్వం రైతులతో కలిసి ఉంటుందని హామీ ఇచ్చారు.

ధ్వంసం చేసిన ఇళ్ల బాధితులకు బొల్లా ఆర్థికసాయం

విశాలాంధ్ర - వినుకొండ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు ధ్వంసం చేసిన ఇళ్ల బాధితులకు ఆర్థిక సాయం అందించిన కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పిఏసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ. వినుకొండ పట్టణంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో, బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో నివాసం ఉంటున్న సుమారు పది కుటుంబాల వారి నివాస గృహాలను హై కోర్ట్ ఆర్డర్ పేరుతో టిడిపి నాయకులు, అధికారులు అన్యాయంగా కూల్చేసిన ఇళ్లు, వ్యాపార సముదాయాల కారణంగా జీవితాలు దెబ్బతిన్న నిరుపేద కుటుంబాలకు నిజమైన అండగా నిలిచింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధితులకు ఆర్థిక సహాయం కింద రూ. 5 లక్షల అందించిన వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని, పేద ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఇక్కడ చిప్ విప్ ఆంజనేయులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులమీద పెట్టిస్తున్న అక్రమ కేసులమీద ఉన్న శ్రద్ధ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, బొల్లాపల్లి మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పొగాకు అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర - దుగ్గిరాల : పొగాకు ఉత్పత్తులకు బానిసలైన వారు ఆ వ్యసనం నుంచి బయటపడి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. కేంద్ర యువజన వ్యవహారాలు, స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కెఎల్‌యు ఎన్ఎస్ఎస్ ఎంపీసీ విభాగం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో బుధవారం పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తులు వాడకం వలన నోరు, గొంతు తదితర అవయువాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, గుండె, ఊపిరితిత్తులకు అనారోగ్య సమస్యలు వస్తాయని ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్.కిరణ్ కుమార్ వివరించారు. ఆ వ్యసనం నుంచి బయటపడాలంటే పొగాకుని మానాలనే దృఢమైన నిర్ణయంతోపాటు నికోటిన్ రీప్లేస్ మెంట్ థెరపీ తీసుకోవటం, కుటుంబ సభ్యుల మద్దతు తీసుకోవటం చేస్తే పొగాకు ఉత్పత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చునని విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ తెలియపరిచారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థ సారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, కె.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

వేపకంపల్లె ఎంపీటీసీ ఉప ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - కారంపూడి : మండల పరిషత్ టెర్రిటోరియల్ కాన్‌స్టిట్యూయెన్సీ (ఎంపీటీసీ) వేపకంపల్లె ఉప ఎన్నికలో పోటీ లేకుండా బోల్నేడి కనకదుర్గ శ్రీనివాసరావు విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిద్ది లింగమూర్తి ప్రకటించారు. ఈసీ బోల్నేడి కనకదుర్గ శ్రీనివాస రావుకు డిక్లరేషన్ ధ్రువీకరణ పత్రాలను బుధ వారం అందచేశారు. ఈ ఉపఎన్నికలో ఇద్దరు అభ్యర్థులు మాత్రమే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనం తరం, ఒకరు గడువు ముగియకముందే తన అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకోవడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవమైందన్నారు. దీంతో మిగిలిన ఒక్క అభ్యర్థి పేరును ఎన్నికల నియమావళి ప్రకారం రిటర్నింగ్ ఆఫీసర్ నేరుగా ప్రకటించారు.

ఓరుగంటికి విశ్వజనని సేవారత్న అవార్డు

విశాలాంధ్ర - మాచర్ల : విశ్వజనని ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మ కంగా ప్రదానం చేయనున్న "విశ్వజనని సేవారత్న" అవార్డుకు పట్టణానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి చెన్నకేశవరావు ఎంపికయ్యారు. ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 20న హైదరాబాదులోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అవార్డుల ప్రదానం జరగనుంది. ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ తెలుగు దినపత్రికలలో రిపోర్టర్‌గా పని చేస్తూ, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్, ఆవోపా, ఆర్యవైశ్య సంఘాల ద్వారా వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ దేవాలయాల్లో భక్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి విశ్వజనని ఫౌండేషన్ తనకు విశ్వజనని సేవారత్న అవార్డు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈసందర్భంగా చెన్నకేశవరావుకు అభిమానులు, మిత్రులు, జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

తల్లిపాల వారోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - విను కొండ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవంపై అంగన్వాడీలు చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని వినుకొండ పట్టణంలోని కట్టకింద బజార్ సచివాలయం పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఏ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శేష కుమారి సూచించారు. అంగన్వాడి నుండి గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారాన్ని సమయానికి అందుకొని, సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని, బిడ్డకు ఎంత ముఖ్యమో చిన్నారుల ఆరోగ్య క్షేమం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, బాలామృతం తప్పనిసరిగా చిన్నారులకు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షేక్.రజియా, షేక్.నీలిమ, షేక్.జాన్ బి, వై.నీరజ, అంగన్వాడి సిబ్బంది, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుట్టినశిశువుకు ముర్రుపాలు పట్టించాలి

విశాలాంధ్ర - పెదకూరపాడు : పుట్టిన పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని, బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంత అవసరమని సీహెచ్ఓ అనుపమ అన్నారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు 5, 6 వార్డులలో బుధవారం ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పర్యటించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు ముర్రు పాలు అందించడం వల్ల లాభాలను వివరించారు. ఏఎన్ఎం అనూష, సాయి తిరుమల, అంగ న్వాడీ కార్యకర్త సామ్రాజ్యం, ప్రవంతి, ఆశాకార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

వెంకటపాలెం శ్రీవారి ఆలయంలో సిబ్బంది కక్కుర్తి

- టీటీడీ విజిలెన్స్ తనిఖీలో వెల్లడి

విశాలాంధ్ర - తుళ్లూరు: వెంకటపాలెంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన విరాళాల దుర్వినియోగం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాతల నుండి స్వీకరించిన విరాళాలను అక్రమంగా వినియోగించి, నాణ్యతలేని భోజనాలను అందించారని తితిదే విజిలెన్స్ విభాగం నిర్వహించిన విచారణలో తేలింది. ఆలయంలో దాతలు ఇచ్చిన విరాళాలను భక్తుల పేరుతో నమోదు చేసి, అన్నప్రసాదం క్యాటరింగ్ బాధ్యతలో ఉన్న వ్యక్తికి ఇచ్చేందుకు ఇన్చార్జ్ సిబ్బంది ఆదేశించినట్లు సమాచారం. అందులో కొంత నగదు ఆలయ సిబ్బంది బంధువు ఖాతాలోకి మళ్లించారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇలాంటి సంఘటనలో ముగ్గురు ప్రవాసాంధ్రులు కలిపి ఇచ్చిన రూ.3.50 లక్షల విరాళంలో కేవలం రూ.70 వేలకే నాణ్యతలేని పదార్థాలతో అన్నదానం నిర్వహించారని, మిగిలిన సొమ్ము దారి మళ్లించారని విజిలెన్స్ విచారణ తేల్చింది. భక్తులు ఇచ్చిన విరాళాలకు రశీదులు ఇవ్వాలని, అన్నప్రసాదాన్ని తితిదే పద్ధతుల్లో నిష్పాక్షికంగా పంపిణీ చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఆలయ అధికారులు మాట్లాడుతూ: "విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిని ఇప్పటికే బదిలీ చేశాం. దోషులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మోతడకలో పచ్చళ్ళ తయారీ కేంద్రం సందర్శన

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని మోతడక గ్రామంలో పచ్చళ్ళ తయారీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మెప్మా, సెర్ప్, డీఆర్డీఏ అధికారులు మోతడక గ్రామాన్ని సందర్శించారు. ముందుగా బండారుపల్లి, గుంటూరు రూరల్ గ్రామం జొన్నలగడ్డను పరిశీలించారు. బండారుపల్లిలో శ్రీ విజయలక్ష్మి డ్వాక్రా సంఘం వారు తయారు చేస్తున్న వివిధ రకాల పచ్చళ్లను పరిశీలించారు. అనంతరం జొన్నలగడ్డలో వివిధ రకాల కారంపొడి తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మోతడకను సందర్శించారు. సచివాలయానికి ఎదురుగా ఉన్న 11.30 ఎకరాల స్థలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. స్థలం అన్ని రకాలుగా అనుకూలంగా ఉండటంతో అదే స్థలంలో పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు అంగీకరించారు. పంచాయతీ వారు సైతం స్థలం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో పచ్చళ్ళు తయారు చేస్తున్న మహిళలతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంఆర్ డి.అరవింద్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం.జనార్ధన్, డైరెక్టర్ శివశంకర్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, తహశీల్దార్ మెహర్ కుమార్, ఏపీఎం ఆర్.సాంబశివరావు, టీడీపీ నాయకులు శివరామయ్య,సాంబశివరావు పాల్గొన్నారు.

క్రోసూరు సొసైటీ చైర్మన్‌గా కడియం శివ నాగమల్లేశ్వరరావు

విశాలాంధ్ర - పెదకూర పాడు : క్రోసూరు సొసైటీ చైర్మన్‌గా జనసేన క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు కడియం శివ నాగమల్లేశ్వరరావు ప్రమాణ స్వీకారం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ర్యాలీలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ట్రాక్టర్లు, కార్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేపించి సొసైటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం పటిష్ట మైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సొసైటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తే, ప్రతిఫలం ప్రతి రైతు ఇంటికే చేరుతుందన్నారు. రైతుల అవసరాలు, సమస్యలు తెలుసుకొని ప్రగతికి పునాది వేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంక టేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. నియోజ కవర్గంలోని రైతుల అభ్యున్నతి కోసం సొసైటీలు నిస్వార్థంగా పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పెదకూరపాడు నియోజకవర్గ సమ న్వయకర్త యర్రం రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, కంచేటి సాయి బాబు, లేళ్ల వెంకట్రావు, కొండ్రు కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, జాను, అనుమల వెంకట్రామి రెడ్డి, అనుముల పూర్ణచంద్రరావు, కరీముల్లా, మస్తాన్, బాబు పాల్గొన్నారు.

బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్ ఆమోదంపై హర్షం

- నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: మంత్రి మండలి సమావేశంలో బుధవారం నాయీబ్రాహ్మణ బార్బర్ షాప్‌లకు విద్యుత్తు 150 నుండి 200 యూనిట్లకు పెంచి ఉచితంగా ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేయడం హర్షణీయమని నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరంలో బార్బర్ షాప్ కి ఉచిత విద్యుత్ ఇవ్వాలని నారా చంద్రబాబు జీవో తెచ్చినప్పటికీ ఆ జీవని పూర్తిగా అమలు చేయడంలో గత ప్రభుత్వము వైఫల్యం చెందిందని ఆంధ్ర రాష్ట్రం లో కేవలం కొన్ని షాపులకు మాత్రమే 150 యూనిట్లు విద్యుత్ అందించడం జరిగిందని గతంలో బార్బర్ షాపు వారికి విద్యుత్తు అందక అనేక ఇబ్బందులకు గురయ్యారని, నేడు మంత్రి మండలి సమావేశంలో బార్బర్ షాపులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు 200 యూనిట్లకు పెంచి ఆమోదం తెలియజేయడం నాయీ బ్రాహ్మణ బార్బర్ షాప్‌ల వారికి ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఉచిత విద్యుత్తు నాయీ బ్రాహ్మణ సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయీబ్రాహ్మణుడికి ఉచిత విద్యు త్తు అందేలాగా చూడాలని నరసింహారావు కోరారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కొర్నేపాటి నరేష్ గుంటూరు అర్బన్ కమిటీ అధ్య క్షులు మల్లాది నాగేశ్వరరావు, కార్యదర్శి తిరువల్లూరు హరినాథ్ బాబు, గంగాధరపు భాస్కర్, కొలకలూరి భక్తేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యాశక్తి కార్యక్రమాన్ని నిర్బంధం చేయడం తగదు: ఫ్యాప్టో

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశక్తి అనే కార్యక్రమం ఇచ్చికంగా నిర్వహించాలని పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ తెలియచేశారు. కానీ మన జిల్లాలో కొన్ని ఉన్నత పాఠశాలలలో విద్యా శక్తి కార్యక్రమాన్ని నిర్బంధంగా నిర్వహిస్తున్నారు. దీన్ని జిల్లా ఫ్యాప్టో తరుపున ఖండిస్తున్నట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె.నరసింహారావు తెలియజేశారు. సాధారణంగా విద్యార్థులు సాయంత్రం నాలుగు గంటలకు మానసికంగా అలసిపోతారు. ఆ సమయంలో విద్యాశక్తి అని చెప్పి అదనంగా తరగతులు నిర్వహించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. విద్యా శక్తి కార్యక్రమాలు గురించి ఎవర్ని నిర్బంధం చేయవద్దని ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా గుంటూరు జిల్లా ఫ్యాప్టో నాయకులు డీఈఓ రేణుకను కలిసి ప్రాతినిధ్యం చేశారు. డీఈఓ రేణుక మాట్లాడుతూ విద్యాశక్తి కార్యక్రమం విద్యా ర్థులకు కానీ, ఉపాధ్యాయులకు కానీ కంపల్సరీ కాదని ఇచ్ఛికం మాత్రమేనని జిల్లాలోని ప్రధానో పాధ్యాయులందరికీ ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ యు.రాజశేఖర్, డీకే సుబ్బారెడ్డి, ఎండీ ఖలీద్, ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలేష్, కళాధర్, పెదబాబు, బాలాజీ, వై.శ్యాం తదితరులు పాల్గొన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల విద్యాశాఖ అధికారులపై వస్తున్న ఆరోపణలను జిల్లా ఫ్యాప్టో నాయకులు ఖండించారు.

చేనేత రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహం హర్షణీయం

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి పునర్వైభవాన్ని తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకోవడం పట్ల అమరావతి దేవాంగ్ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం మంగళగిరి కుప్పారావు కాలనీలోని గౌరవాధ్యక్షులు ఎం. వీర వెంకట సత్యనారాయణ నివాసంలో బుధవారం జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షుడు బల్ల వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, చేనేత రంగ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచి వాలయంలో సమీక్ష నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాల ప్రకారం చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పవర్ లూమ్స్ కు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న 5శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. చేనేత కార్మికుల కోసం రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ ఇవన్నీ చేనేత కార్మికుల అభివృద్ధికి దోహదపడతాయని, వారి జీవితాల్లో వెలుగులు నింపనున్నాయని ఆయన అభిప్రాయ పడ్డారు. చేనేత రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యవహ రిస్తూ, మంగళగిరి చేనేతను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తీసుకుంటున్న నిర్ణ యాలు చేనేత వర్గానికి బలాన్నిస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి నమశ్శివాయ, ఇతర ప్రతి నిధులు వెంకటేశ్వరరావు, బొమ్మన శ్యాం కుమార్, రాజారావు అచ్చయ్య, బొమ్మన రవి కుమార్, రాము, శ్రీను, తేజేశ్వరరావు, పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - తాడికొండ : అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడి కొండ గ్రామానికి చెందిన జవ్వాది శ్రీనివాసరావు(37) వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. గత ఏడాది పది ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని వ్యవ సాయం చేశాడు. పంటకు గిట్టుబాటు ధర లేకపోవ డంతో రూ.10 లక్షలు అప్పు చేశాడు. దీనికి తోడు భార్యతో మనస్పర్థలు రావడంతో మనోవేదనకు గురై మంగళవారం గడ్డి మందు తాగాడు. వైద్య సహాయం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెం దాడు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుని తల్లి దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

అవకతవకలపై విచారణ చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర - పెదకాకాని : మండలంలోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసిలో జరిగిన అవతకాలపై బుధవారం అధికారులు విచారణ చేపట్టారు. గత డ్రిల్ మాస్టర్ రూ.2 లక్షల మేర అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని, దానిలో పాతవి కొత్తవి కలిపి ఖరీదు కట్టి మిగిలను 28 మందికి రూ.2500 చొప్పున ఇచ్చినట్లు తెలిపారు. గత మాస్టారుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్మీ జూనియర్ ఆఫీసర్ రాముడు, హవల్దార్ మహేష్, క్యాడర్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర - పెదనందిపాడు : మండల పరిధిలోని నాగులపాడు మండల పరిషత్ పాఠశాలను బుధవారం ఎంఈఓ కె.ఎఫ్ కెనడీ సందర్శించారు. ఈసందర్భంగా హాజరుశాతాన్ని పరిశీలించి, ప్రధానోపాధ్యాయిని మౌనికను ఎఫ్ఏ వన్ పరీక్షకు విద్యార్థుల సన్నద్ధతపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యం పై కూడా శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే మాధవి పుట్టినరోజు వేడుకలు

ప్రార్థనలు చేసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పుట్టినరోజు వేడుకలు టీడీపీ సీనియర్ నాయకులు షేక్. లాల్ వజీర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గల్లా మాధవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గుంటూరు ఎత్తురోడ్డు సెంటర్లో ఉన్న మస్తాన్ దర్గా వద్దకు చేరుకుని ప్రార్ధనలు చేశారు.

దాడి సంఘటనపై కేసు నమోదు

విశాలాంధ్ర-యడ్లపాడు: గేదలను ఆశ్రమ ఆవరణ లోనుండి బయటకు తోలగా తమపై దాడి చేసి గాయపర్చారన్న ఫిర్యాదు పై యడ్లపాడు పోలీసులు బుధవారం కేసునమోదు చేశారు. ఎస్ఐ శివరామకృష్ణ వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొండవీడు ఫోరం ఇస్కాన్ ఆలయ ప్రాంగణంలోకి బుధవారం గేదెలు ప్రవేశించగా అక్కడే ఆధ్యాత్మిక సేవలు అందించే భక్తుడు పశ్చిమబెంగాల్‌కు చెందిన పుష్పారాయ్ వాటిని వెలుపలకు తోలటంతో గొడవ ప్రారంభమైంది. గేదలకు చెందిన వ్యక్తులు ఒక మహిళతో సహా నలుగురు ఫెన్సింగ్ ధ్వంసం చేసి ఆశ్రమంలోకి ప్రవేశించి రాయ్ పై దాడి చేసారు. అడ్డుకోపోయిన మరొక భక్తుడు బ్రజిత్ బర్మన్ పై కూడా దాడి చేయటంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

9న మున్సిపల్ కార్యాలయాల వద్ద టూల్ డౌన్ నిరసన

విశాలాంధ్ర - మంగళగిరి : మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 36పై స్పష్టత ఇవ్వకపోవడం, హామీలను అమలు చేయకపోవడంపై మండిపడ్డారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు రత్నాకరన్‌లు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద టూల్ డౌన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు, ఇంజినీరింగ్, పార్కు, కార్యాలయ సిబ్బంది, స్కూల్ వాచ్‌మెన్, టాయిలెట్ వర్కర్లందరికీ కనీస వేతనాలు, పెండింగ్ డీఏలు, వేతనాలు విడుదల చేయాలని, రిటైర్డ్, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరాజ్, పట్టణ అధ్యక్షులు నక్క నాగరాజు, సునీల్ రాజ్ పాల్గొన్నారు.

'రోటరీ' కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం గోడప్రతులు ఆవిష్కరణ

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జర్మనీలో తయారుచేసిన జిఈఎంఎంకే-1 కృత్రిమ చేతులను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రమోట్ చేయడం జరిగింది. స్థానిక గణపతి నగర్‌లోని వీజే డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్‌వీ రామ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ అధ్యక్షత వహించగా, పీడీజీ అన్నే రత్న ప్రభాకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. గతంలో భారత్‌లో మొట్టమొదటిసారిగా జర్మనీ నుంచి దిగుమతి చేసిన ఈ కృత్రిమ చేతులు మంగళగిరి రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు అందించబడ్డాయి. ఇప్పుడు మరలా ఈ అవకాశాన్ని కల్పించడంతో అనేక మంది దివ్యాంగుల జీవితాల్లో మార్పు వస్తుందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ రామ్ ప్రసాద్ బ్రోచర్ ఆవిష్కరించి, సోషల్ మీడియా ద్వారా ఈ సమాచారం అవసరమైన వారికి చేరేలా చేయాలని సూచించారు.

ప్రపంచ శాంతి కోసం ర్యాలీ:

ఈ సందర్భంగా రోటరీ సభ్యులు, రోటరాక్టర్లు, విద్యార్థులు కలిసి వీజే కళాశాల నుంచి శాంతి ర్యాలీ నిర్వహించారు. హిరోషిమా అణు దాడి, పహల్గాం ఉగ్రవాద దాడి లాంటి ఘటనలపై అవగాహన కల్పించేందుకు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ సెక్రటరీ పారెపల్లి నిరంజన్ గుప్తా పర్యవేక్షించారు. అనేక మంది రోటరీ, రోటరాక్ట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకట్రావు, పుల్లారెడ్డికి సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావును బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఇతర టీడీపీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డిని కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న సుమారు 3 వేల మందికి మొదటి విడతగా శాశ్వత పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మున్నంగి సంజీవరెడ్డి, పుల్లెపు భాస్కరరావు, కళ్ళం బాపిరెడ్డి, ఇట్టా పెంచలయ్య, కేళి వెంకటేశ్వరరావు, అద్దంకి మురళి, మండవ గోపాలరావు, కొర్రపాటి రమణ, కంచర్ల శివప్రసాద్, కొర్రపాటి విజయకుమార్, తాడిబోయిన భాస్కర్, తోట సాంబశివరావు, వంగర శంకర్రావు, దాసరి పాండు, తాడిబోయిన గోపి, చాంద్ బాషా, నక్క నవీన్ రాజా, అడపా నరేష్, షేక్ నాగూర్ వలి, దేవుళ్ళ ప్రసాద్, సింకా శ్రీనివాసరావు, తురక దుర్గారావు, సూరగాని కిరణ్, కంభం సాయి చంద్, దర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతవీరులకు నివాళి

విశాలాంధ్ర-పెదకూరపాడు : హిరోషిమా డే సందర్భంగా పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వొత్తులు వెలిగించి మృతవీరులకు నివాళులర్పించారు. హెచ్‌ఎం రమణ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌లోని హీరోసీమ నగరంపై అణు బాంబు ప్రయోగించి లిటిల్ బాయ్ అనే బాంబు పేల్చినట్లు తెలిపారు. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. విశ్వశాంతి కోసం అందరూ సహనం, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు.

కోడి పందేలను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - యడ్లపాడు : మండలంలోని వంకాయలపాడు పరిధిలో బహిరంగ ప్రదేశంలో కోడిపందేలను వేస్తు న్నారన్న సమాచారంతో యడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ సిబ్బందితో దాడిచేసి 5 గురు వ్యక్తులను అదుపులో తీసుకొని, చనిపోయిన ఒక కోడిని, రూ.3150ల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు స్మశాన వాటికల మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులు రూ.60 లక్షలతో చిర్రావూరు గ్రామంలో రెండు స్మశాన వాటికల మౌళిక సదుపాయల కల్పనకు టీడీపీ స్థానిక నాయకులు బుధవారం శంకుస్థాపన చేశారు. హిందూ, ముస్లిం స్మశాన వాటికల చుట్టూ అంతిమ సంస్కారాల షెడ్డు, లాకర్, వెహికిల్ షెడ్డు, గ్రీనరీ, గార్డెన్, రోడ్స్, లైటింగ్, బాత్రూమ్‌లు, వాటర్ ట్యాంక్ తదితర సదుపాయల కల్పన శ్రీకారం చుట్టారు. మిగిలిన స్మశాన వాటికలకు ప్రహరీ గోడల నిర్మాణంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టారు.

మున్సిపాలిటీ, పారా మెడికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి : రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మున్సిపాలిటీ తరహా పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జీతాలు పెంచాలని పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా విశిష్టమైన సేవలు అందిస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజీల్లో చూసుకున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉందని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సరైన వనరులు రాష్ట్ర ప్రభుత్వం అందించకపోయినా తక్కువ జీతాలతో ఎక్కువ గంటలు పని చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు వదిలేసి రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేస్తేనే పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకుంటారా? లేకపోతే వారి కష్టాన్ని..శ్రమను గుర్తించరా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీనియారిటీ పరంగా పారా మెడికల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌పై వేసిన ముగ్గురు మంత్రుల కమిటీలోని తుది నిర్ణయాలు ఉద్యోగులకి న్యాయపరంగా ఉండేలా చూడాలని, లేదంటే ఉద్యమబాట పట్టాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

అందజేశారు. కోలాహలంగా ఉద్యోగ విరమణ సభ ముగిసింది.

అన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-పెదకాకాని : శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు గుంటూరు జిల్లా, మంగళగిరి వాస్తవ్యులు పలగాని నరసింహారావు, శివ నాగేశ్వరమ్మ దంపతులు బుధవారం రూ.50వేలు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీస్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

CHANGE OF NAME

I, **VENKATESWARAMMA KATURI** (Old Name), W/o. **KATURI VENKATESWARA RAO**, Resident of Door No: 6-20, Katuri Public School, Lalupuram, Guntur Rural, Guntur District - 522017, Andhra Pradesh. I have changed my name as **KATURI VENKATESWARI** (New Name) W/o. **KATURI VENKATESWARA RAO.** Hereafter my name is known as **KATURI VENKATESWARI** (New Name) W/o. **KATURI VENKATESWARA RAO.**

మహారాజ శ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టు నందు

M.C. 10/2024

బిట్వీన్ :
జవిశెట్టి @ సాని కావ్య శ్రీ .... పిటీషనర్.
వర్సెస్,
జవిశెట్టి వెంకటేష్ వర్మ .... రెస్పాండెంట్
To
జవిశెట్టి వెంకటేష్ వర్మ, తండ్రి వెంకటేశ్వర్లు, హిందూ, 31 సంవత్సరములు, ప్రయివేటు ఉద్యోగి, R/O డోర్ నెం : 2-148, సిరిగిరిపాడు గ్రామము, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, సెల్ నెంబర్: **8374800429, 9701286290.**

పై నంబరు పిటిషన్ భరణం కోరుచూ మీపై పిటీషనర్ దాఖలు చేసి, మీకు నోటీసులు జారీ నిమిత్తం, ఎన్నిసార్లు కోర్టు వారు ఆర్డర్ వేసినూ, మీరు తీసుకోనందున ది. **26-8-2025**న తేదీన ఉదయం **10:30** గంటలకు మీరు స్వయముగా గాని, లేదా ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషన్ తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నిమ్మల శ్యామలాదేవి
పిటీషనర్ తరపు న్యాయవాది
మాచర్ల - 522426
సెల్ నెం : 8096993546

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S NO : 260/2023

బిట్వీన్ :
చిన్ని పూర్ణ చంద్రరావు తండ్రి కనకయ్య
.... వాది
వర్సెస్,
గోగిరెడ్డి శివారెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి, సుబ్బారెడ్డి పాలెం గ్రామం, మాచర్ల మండలం
...... ప్రతివాది

ఇందు మూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్ని మార్లు కోర్టు వారు సమన్లు జారీ చేసిననూ తీసుకొనక Avoid చేయుచున్నందున, వాది అభ్యర్థన మేరకు శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా ప్రకటనకు అనుమతించినారు. కావున సదరు ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాకై ది.**09-09-2025**న వాయిదా ఉన్నది. కావున ఆ రోజు మీరు ఈ ప్రకటనను సమన్లుగా భావించి వాయిదా రోజు ఉదయం **10:30** గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి తమ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనిచో మిమ్ములను Exparte చేసి వాదికి అనుకూలముగా తీర్పు చెప్పెదరని తెలియపరచడమైనది.

వాయిదా తేది : **09-09-2025.**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కర్పూరపు రంగారావు
వాది తరపు న్యాయవాది, మాచర్ల - 522426
సెల్ నెం : 9866872142

KALLAM TEXTILES LIMITED
(Formerly Known as "Kallam Spinning Mills Limited")
CIN-L18100AP1992PLC013860
Chowdavaram, GUNTUR - 522 019. A.P., INDIA
Ph: 0863 - 2344016, E-mail: corp@kallamtextiles.in
GSTIN: 37AAACK9363M1ZY

Dear Shareholder(s),

Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).

As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) / modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at **www.ksml.in.** Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Dividend for the Financial Year 2017-18 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.Y 2017-18 i.e., by **Monday, 27th October, 2025** to IEPF. Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/Unclaimed.

You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Friday, 24th October, 2025.** You are requested to note that if the Dividend amounts are not claimed by **Monday, 27th October, 2025**, or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process according to the said Rules, which is provided in the said rules, which is under:-

(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will stand cancelled and be deemed non-negotiable.

(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.

However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim. We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder. The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at www.iepf.gov.in. Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.

Date : 06-08-2025
Place: Guntur

For Kallam Textiles Limited,
Sd/- Golagani Ramesh Kumar
(Company Secretary & Compliance Officer)

48 గంటల్లో అనధికార కట్టడాలు స్వచ్ఛందంగా తొలగించుకోండి : నగర కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార కట్టడాలు, లేఅవుట్స్, హోర్డింగ్స్, ట్యాప్‌లు 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జీఎంసీ సిబ్బందే తొలగించి, అందుకు అయిన ఖర్చుతో పాటు అపరాధ రుసుం కూడా బాధ్యులకు విధించబడునని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. స్థానిక శారదాకాలనీ, సంజీవయ్య నగర్, కేవీపీ కాలనీ తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చాలా ప్రాంతాల్లో అనధికార మున్సిపల్ కుళాయిలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, సదరు కుళాయిలను తొలగించుకోవాలన్నారు. అలాగే నగరంలో రోడ్లు, డ్రైన్లు ఆక్రమించుకొని ట్రాఫిక్, మురుగు పారుదలకు సమస్యలు సృష్టిస్తున్నవారు తక్షణమే ఆక్రమణలు తొలగించుకోవాలని, లేకుంటే జీఎంసీ పట్టణ ప్రణాళిక అక్రమ ఆక్రమణ దళం తొలగిస్తే జరిగే నష్టానికి ఆక్రమణదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. మిర్చి యార్డు పరిసర ప్రాంతాల్లో మిర్చి తొడాలు తీసే ప్రాంతాల్లో చిన్న పిల్లలను కూడా పనిలో పెట్టుకుంటున్నారని, కార్మికశాఖ అధికారులతో ఆకస్మికంగా చేపట్టిన తనిఖీల్లో 14 మంది బాలా కార్మికులను గుర్తించామని, మరి కొందరు తమను చూసి వెళ్లారని తెలిపారు. ఆయా బాల కార్మికులను స్కూల్స్‌లో చేర్చడం, వారి తల్లిదండ్రులకు తగిన కౌన్సిలింగ్ అందించాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించామని చెప్పారు. పర్యటనలో జాయింట్ లేబర్ కమిషనర్ ఎం.బాలునాయక్, డిప్యూటీ కమిషనర్ ఏ.గాయత్రి దేవి, జీఎంసీ ఏసీపీ వెంకటేశ్వరరావు, డీఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కోట నాగ శ్యామలరావుకు సత్కారం

విశాలాంధ్ర - మంగళగిరి : ఇటీవల న్యూఢిల్లీలో విద్య వాచస్పతి పురస్కారం అందుకున్న డాక్టర్ కొసనం కోట నాగ శ్యామలరావు మాస్టారును అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అభినందన సత్కారంతో సత్కరించింది. చిలువూరు మహంకాళి అమ్మవారి తోట ప్రాంగణంలో జరిగిన ఈ సభకు సంఘ అధ్యక్షుడు బల్ల వెంకటరమణ అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్యామలరావు మాస్టారు నిరుపేద చేనేత కుటుంబం నుంచి పోరాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ఎదిగి, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచిన తీరు ప్రజల హృదయాలను గెలుచుకున్నది. పదవీవిరమణ అనంతరం ఆయన ధ్యాన సాధనలో లీనమై సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామలరావు, వారి సతీమణి విజయలక్ష్మిని అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బల్ల వెంకటరమణ, సతీమణి వరలక్ష్మితో కలిసి దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి అల్లక నమశ్శివాయ, మోతికి వీర వెంకట సత్యనారాయణ, బొమ్మన శ్యామ్ కుమార్, యుద్ధం అప్పారావు స్వామి, బీరక మల్లేశ్వరరావు, యర్రా సత్యనారాయణ, పడవల నాగ ప్రసాద్, బాసిన శంకర్, గోరు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

- ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్

విశాలాంధ్ర - దుర్గి : సేంద్రీయ ఉత్పత్తుల వినియోగంతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కూరగాయల విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలు కలిగిన కూరగాయలు తినకుండా, మన పెరట్లోనే సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించాలని, వాటి ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అపారమైన గౌరవం ఉందని, మందులు పిచికారీ చేసిన కూరగాయలు తిని అనారోగ్యానికి గురౌతున్నారని, సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు సాగు చేయించే బాధ్యత యానిమేటర్స్ (విఓఏల)పై ఉందన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రీయ ఉత్పత్తులతో పండించిన ఆహారం తినాలన్నారు. ప్రభుత్వం మీకు ఇచ్చిన లక్ష్యం, నిధుల వసూళ్లను బాధ్యతగా తీసుకుని ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏపీఎం పిడతల వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ ఈ 9 రకాల కూరగాయల విత్తనాలను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించాలనేదే ప్రభుత్వ నిర్ణయం కాబట్టి మహిళలకు విత్తనాలు అందించి పెరట్లో పెంచే విధంగా చూడాలని కోరారు. తొలుత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించి, వి.ఓ.ఎలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లింగా రమేష్, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షణాధికారి శివప్రసాద్, డీఆర్ డీఏ స్కిల్ డవలపమెంట్ జాబ్ కోఆర్డినేటర్ నాని పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పుప్పాల సత్యనారాయణ

విశాలాంధ్ర - పొన్నూరు: సీపీఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి), పొన్నూరు పట్టణ కార్యదర్శి ఆరేటి రామారావులు పిలుపునిచ్చారు. పొన్నూరు నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ 26వ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా సిపిఐ 26 వ మహాసభలు ఈ నెల 17,18 తేదీలలో గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్ సిపిఐ కార్యా లయం వద్ద గల విజయ టాకీస్ స్థలములో మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం అవుతుందని తెలియజేశారు. ఈ మహాసభ సందర్భంగా 17వతేదీ గుంటూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడి యం నుండి ప్రదర్శనగా బయలుదేరి మల్లయ్య లిం గం భవన్ సిపిఐ కార్యాలయం వద్ద గల విజయ టాకీస్ ఆవరణము వద్దకు చేరుతుందని తదుపరి బహిరంగ సభ జరుగుతుందని, 18వ తేదీ నాడు సిపిఐ కార్యాలయంలో ప్రతినిధుల సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలియ జేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు ప్రదర్శనలో పాల్గొని అనంతరం జరిగే బహిరంగ సభలో సిపిఐ వందేళ్ల ప్రస్థానంలో గుంటూరు జిల్లా సిపిఐ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు సాధించిన విజయాల గురించి తెలియజేస్తారని తెలిపారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోంటారని తెలియజేశారు. నూతన కార్యవర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట పందాల తీర్మానం జరుగుతుంది. ఈ మహాసభకు పొన్నూరు నియోజకవర్గంలోని సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, గోవిందరాజులు, మీనుగా సత్యనారా యణ, కూచిపూడి రత్నబాబు, రాఘవులు, సీతారామయ్య పాల్గొన్నారు.

సుంకాల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆగస్టు 1వ తేదీ నుండి భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 25 శాతం అదనపు దిగుమతి సుంకం విధించటం, పెనాల్టీని కూడా విధిస్తానని హెచ్చరించడం భారత్ పట్ల అతని వ్యతిరేక భావానికి నిదర్శనమని విశ్లేషకులు, రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి దుయ్యబట్టారు. తానేం చెబితే భారత్ అలా వినాలనే గర్వంతో విర్రవీగుతూ ఉన్న దానికి సాక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం'అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవటంపై సుమారు 4 నెలలుగా మన దేశ పాలకులు, అధికారులు అమెరికాతో చర్చలు జరిపారని, మోడీకి, ట్రంప్‌కు ఉన్న స్నేహబంధంతో సానుకూల వాణిజ్య ఒప్పందం కుదరబోతుందని జూలై 29 వరకు కేంద్ర పెద్దలు వివిధ రూపాల్లో ప్రచారం చేసుకున్నారన్నారు. ట్రంప్ కూడా ఇదే భావం కలిగించారన్నారు. అయితే జూలై 30న 25 శాతం సుంకాన్ని పెంపుతూ ట్రంప్ చేసిన ప్రకటన, హెచ్చరిక దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీని మీద ప్రధాని మోదీ, కేంద్రం పెద్దలు స్పందించపోవడం విచారకరమన్నారు. మేధావుల ఫోరం కార్యదర్శి పిఎస్ మూర్తి మాట్లాడుతూ భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకు వెళుతున్నాయని, సుంకాల పెంపు వల్ల అన్ని రకాల దిగుమతులు తగ్గిపోతాయన్నారు. భారత దేశ ఫార్మా ఎగుమతుల్లో 40 శాతం వాటా అమెరికాదేనని, ఈ పెంపు వల్ల మందుల పరిశ్రమలు సంక్షోభంలో పడతాయని పేర్కొన్నారు. ఈ చర్చలో విద్యావేత్త చంద్రయ్య, విశ్లేషకులు ఆర్‌వి సింగరయ్యలు ప్రసంగించారు.

అంబరీశుని అభినందన సభ

విశాలాంధ్ర - తెనాలి : అధిక సంఖ్యాక విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో, క్రమశిక్షణ గల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో నిరంతరం కృషి చేసి ఉపాధ్యాయ సంఘ నాయకునిగా ప్రత్యేక పాత్ర వహించిన ఎనికపల్లి అంబరీషుడు అభినందనీయులని వక్తలు కొనియాడారు. తెనాలి, గంగా నమ్మపేటలో రాధామాధవ్ ఫంక్షన్ హాలులో ఎస్‌టియు.ఎ.పి. ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో అంబరీశుని ఉద్యోగవిరమణ అభినం దన సభ జరిగింది. సభకు ఎస్టీయు తెనాలి ఏరియా కార్యదర్శి డి.వి. సుబ్బారావు అధ్య క్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ అంబరీషుడు ఉపాధ్యాయునిగా ఎస్టీయు సంఘ నేతగా విజయవంతంగా పనిచేశారని ప్రశంసించారు. ఎస్టీయు ఏ.పి. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సిహెచ్. జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ఎస్టీయు సంఘ కార్యకలాపాల్లో వివిధ హోదాలలో పనిచేసి ఆ పదవులకే వన్నె తెచ్చిన ఉత్తమ నాయకులన్నారు. ఎస్టీయు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ అనునిత్యం పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దటమే కాక ఉపాధ్యాయ సంఘంలో ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేశారన్నారు. జిల్లా అధ్యక్షుడు పెదబాబు మాట్లాడుతూ జిల్లాలో కూడా ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు అంబరీషుడు అన్నారు. సభలో జిల్లా కార్యదర్శి డి.కె. సుబ్బారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.రామచంద్రయ్య, ఎం.శ్రీధర్, ఎ.వి.గోపాలరావు, బొల్లిముంత కృష్ణ, ఎల్.వీరాంజనేయులు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, తోటకూర రమణారావు, డాక్టర్ ఈవూరి శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు. అంబరీశుడుకు ఘన సన్మానం, రాష్ట్ర, జిల్లా, నలుమూలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు వందలాదిగా విచ్చేసి అంబరీషుని దంపతులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.

వచ్చే ఎన్నికలకు రాజకీయాల్లోకి వస్తా సినీ హీరో సుమన్

విశాలాంధ్ర-తుళ్లూరు: వచ్చే ఎన్నికల సమయానికి రాజకీయాల్లోకి వస్తానని సినీ హీరో సుమన్ అన్నారు. మండడంలో నర్రా నారాయణకు సంబంధించిన ఓ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నారని, నేను పుట్టింది, పెరిగింది తమిళనాడు లోనే, మనం అందరం కూటమి ప్రభుత్వానికి సపోర్ట్ చేయాలన్నారు. అందరూ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల ప్రగతికి అసెస్‌మెంట్ బుక్స్ కీలకం

విశాలాంధ్ర-కారంపూడి: పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస స్థాయి, నైపుణ్యాల అంచనాకు ఉపయోగించే స్టూడెంట్ అసెస్‌మెంట్ బుక్స్ అన్ని తరగతుల్లో తప్పనిసరి అవుతున్నాయని, ఈ పుస్తకాల ద్వారా ప్రతి విద్యార్థి ప్రగతి, బలాలు, బలహీనతలను సక్రమంగా రికార్డు చేయడంతో పాటు, తల్లిదండ్రులకు కూడా స్పష్టమైన సమాచారం అందించే అవకాశం కలుగుతోందని ఎంఈవో 2 రవికుమార్ తెలిపారు. బుధవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెస్‌మెంట్ బుక్స్‌లో తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ వంటి ప్రతి సబ్జెక్ట్‌కు ప్రత్యేక పేజీలు ఉంటాయి. వీటిలో యూనిట్ టెస్టులు, టర్మ్ ఎగ్జామ్స్, ప్రాజెక్ట్ వర్క్ ఫలితాలు పాఠశాల హెచ్ఎం లు నమోదు చేస్తారని ఆయన తెలిపారు. ఈ పుస్తకాలు విద్యార్థి ప్రగతిని దీర్ఘకాలం ట్రాక్ చేయడానికి ఉపయోగపడతాయని బలహీనతలున్న విద్యార్థులకు తక్షణ సహాయం అందించడానికి ఇవి ఎంతో ఉపయోగం అని రవికుమార్ తెలిపారు. విద్యా శాఖ ఆదేశాల మేరకు అసెస్‌మెంట్ బుక్స్‌ను అన్ని పాఠశాలలకు పంపిణీ చేసే విధంగా మండల విద్య వనరుల కేంద్రం చర్యలు ప్రారంభించిందన్నారు.

చెత్త సేకరణపై అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సుప్రీమ్ ఎల్‌టీసీ సెంటర్‌లో నిర్వహించిన హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వ హణాధికారి జ్యోతి బసు అన్నారు. గ్రామ సర్పంచ్ చల్లా నాగ మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి హాజరుకావడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి గుంటూరు జిల్లాలోని ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీ ఓలు, డీఎల్‌పీఓలు, డీఎల్‌డీఓలు హాజరుకావడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న గాంధీజీ స్ఫూర్తితో గ్రామంలో గల అంతర్గత రహదారులను, డోర్ టూ డోర్ చెత్త సేకరణ విధానమును పరిశీలించుటకు ఐదు బృందాలుగా ఏర్పడి క్లాప్ మిత్రాలతో పాటు చెత్త సేకరణకు వెళ్లడం జరిగింది. అక్కడ క్లాప్ మిత్రా సిబ్బందితో పాటు జిల్లా పరిషత్ సీఈఓ, డీపీఓ, ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓలు సైతం క్లాప్ మిత్రా సిబ్బంది జాకెట్స్ వేసుకొని రిక్షా బండిని తీసుకుంటూ గ్రామంలో చెత్త సేకరణ చేశారు. అనంతరం గ్రామంలో సేకరించిన తడి, పొడి వ్యర్థాలను సుప్రీమ్ ఎల్‌టీసీ సెంటర్‌కు తీసుకొని రావడం జరిగింది. ముందుగా సుప్రీమ్ ఎల్‌టీసీలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, సుప్రీమ్ ఎల్‌టీసీ సెంటర్ కార్యదర్శి షేక్ ఖాజా పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి ధ్యేయంగా ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్సియర్స్ అసోసియేషన్ పనిచేస్తుంది

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : సమాజాభివృద్ధి ధ్యేయంగా ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్సియర్స్ అసోసియేషన్ పనిచేస్తుందని అసోసియేషన్ అధ్య క్షులు సంధి రెడ్డి జయప్రకాష్ నారాయణ చౌదరి తెలిపారు. తమ వంతుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, రానున్న కాల లో సమాజాభివృద్ధికి ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్సియర్స్ ఆధ్వ ర్యంలో మ రింత పాటు పడతామని స్పష్టం చేశారు. మొగల్రాజపురం లోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్సియర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు పీఎస్వీ ప్రసాదరావు విచ్చేసి సుమారు 87 మంది విద్యార్థులకు రూ.5వేలు చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అసోసి యేషన్ ప్రారంభం నాటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో యజమానులు డ్రైవర్లకు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు వారి పిల్లలు విద్యను అభ్యసించేందుకు ఉపకార వేతనాలు కూడా పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అధ్యక్షులు సంజీవరెడ్డి జయప్రకాష్ నారాయణ చౌదరి మాట్లాడుతూ 87 మంది విద్యార్థులకు నాలుగు లక్షల 35వేల రూపాయలు ఉపకార వేతనాల కింద అందజేశారన్నారు. తమ అసోసియేషన్ సేవారంగంలో అందరి కంటే ముందంజలో ఉందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, వరదల సమయంలో వరద బాధితులకు సేవా కార్యక్రమాలు, వరద సహాయ నిధికి సీఎం చంద్రబాబుకు రూ.5 లక్షలు చెక్కును కూడా అందజేశారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వల్లూరి నాగార్జున కోశాధికారి తిరువీధి హరికృష్ణ పాల్గొన్నారు.

రైతుల సాగునీటి కష్టాలను తీర్చండి

విశాలాంధ్ర-బంటుమిల్లి : పంటలకు సకాలంలో సాగునీరందించి తక్షణమే రైతులను అందుకోవాలని పెడన వైసీపీ ఇన్‌ఛార్జ్ ఉప్పల రాము రైతులతో కలసి బుధవారం బంటుమిల్లి నీటిపారుదలశాఖాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల రాము మాట్లడుతూ బంటుమిల్లి కెనాల్ నకు కొతరం లాకుల నుండి, కృతివెన్ను వరకు కాలువ పారుదల అవుతుంది. ఈ కాలువ పరిధిలోని రైతాంగానికి 900 క్యూసెక్కుల సాగునీరు కాలువలలో పారుదల ఉంటేనే చిట్ట చివరన ఉన్న కృతివెన్ను మండలములోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిచడం సాధ్యమవుతుందన్నారు. 900 క్యూసెక్కుల ప్రవాహం నిలకడగా ఉండి మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద 5 అడుగుల మేర నీరు ఉంటేనే కృతివెన్ను మండల రైతులకు పూర్తి స్థాయిలో అందిచడం జరుగుతుందన్నారు. కానీ మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద కేవలం 3 అడుగుల నీరు మాత్రమే పారుదల ఉండటం వలన వరి పొలముల లోనికి నీరు అందడం లేదని,బంటుమిల్లి కాలువ పైన సరైన పర్యవేక్షణ లేక పూడిక ఏర్పడటం, కాలువలలో గుర్రపుడెక్కకాడ తొలగించక పోవం వలన సాగునీరు దిగువ ప్రాంతం వరకు వెళ్ళడం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్ట్ లలో అవసరమైన నీరు అందుబాటులో ఉన్నా కూడా పెడన నియోజకవర్గములోని సాగుభూములకు పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేయడంలో ఈ కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వైసీపీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ శ్రీకాకుళం సెక్టార్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరి



విశాలాంధ్ర-ఘంటసాల : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీ ఎస్ శ్రీకాకుళం సెక్టార్ సూపర్‌వైజర్‌రాజరాజేశ్వరి అన్నారు. ఘంటసాల మండలం చినకళ్లేపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వ హించారు. గర్భవతులకు, బాలింతలకు, వారి కుటు ంబ సభ్యులకు తల్లిపాల పట్ల అవగాహన నిర్వహించారు. గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారం ఆరోగ్యపరీక్షలు గురించి అవగాహనా కల్పించారు. పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టడం, 6 నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు పట్టాలన్నారు. గర్భవతు లకు, బాలింతలకు టీహెచ్ ఆర్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుత్తికొండ రామారావు, ఏఎన్ఎం బి.కుసుమ కుమారి, జీఎంఎస్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సీహెచ్. సునీత, సిహెచ్.జీవమణి, ఆశా వర్కర్లు కె.ఝాన్సీరాణి, కె.దేవేంద్ర, తల్లులు పాల్గొన్నారు.

కస్టమర్లకు, డ్రైవర్లకు లాభదాయకంగా రైడ్‌ఇట్

- రాష్ట్రంలో నూతన రైడ్ హైరింగ్ యాప్
- డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఫీచర్లు
- మరే ప్లాట్‌ఫాంలో లేని విధంగా పెట్ ఫ్రెండ్లీ రైడ్ సదుపాయం
- విజయ హాస్పిటల్స్ సౌజన్యంతో డ్రైవర్ల కోసం హెల్త్ కార్డులు
- రైడ్ సమయంలో ఎదురయ్యే వివాదాల పరిష్కారానికి డ్రైవర్లకు లీగల్ మద్దతు
- స్కూల్ పిల్లలకోసం వ్యక్తిగత రైడ్ సౌకర్యం
- విజయవాడతో పాటు మరిన్ని నగరాలకు త్వరలోనే రైడ్‌ఇట్ విస్తరణ

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట) : ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైడ్ హైరింగ్ ప్లాట్‌ఫాంలకు భిన్నంగా సరికొత్త రైడ్ హైరింగ్ యాప్ ఆవిష్కృతమైంది. కస్టమర్లతో పాటు డ్రైవర్లకు సైతం లాభ దాయకంగా ఉండేలా సేవలందించేందుకు రైడ్‌ఇట్ యాప్ సిద్ధమైంది. పూర్తిగా రాష్ట్రంలో రూపుదిద్దుకున్న రైడ్‌ఇట్ యాప్ ప్రారంభోత్సవ వేడుక సీతారాంపురంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైడ్‌ఇట్ ఫౌండర్ డైరెక్టర్ రవితేజ పైండా, కో-ఫౌండర్ సన్నిత మాదల, డైరెక్టర్ ప్రశాంతి కొంగర పాల్గొని రైడ్‌ఇట్ గురించి వివరించారు. ఈ సమావేశంలో రవితేజ పైండా మాట్లాడుతూ, వినియోగదారులతో పాటు డ్రైవర్లకు కూడా మరింత మేలు చేయాలనే సంకల్పంతో పలు ప్రత్యేక ఫీచర్లతో 'రైడ్‌ఇట్'కు రూపకల్పన చేశామన్నారు. కస్టమర్లపై ఎటువంటి అదనపు భారం పడకుండా చూసుకుంటూనే, డ్రైవర్లకు మరింత ఆదాయం లభించేలా ఈ యాప్‌ను నిర్వహిస్తామని తెలియజేశారు. కస్టమర్ల ఇబ్బందుల పరిష్కారానికి కస్టమర్ కేర్ ఉన్నట్లుగానే, డ్రైవర్లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం డ్రైవర్ కేర్‌కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. యాప్ కేంద్ర కార్యాలయం స్థానికంగా ఉండటం వల్ల డ్రైవర్లు నేరుగా ఆఫీసుకు వచ్చి సులువుగా సమస్యలను పరిష్కరించుకునే వీలు కలుగుతుందన్నారు. మిగి లిన ప్లాట్‌ఫాంల్లో మాదిరిగా 'రైడ్‌ఇట్'లో ఎటువంటి వ్యాలెట్ సర్వీసులు ఉండవని, తద్వారా రైడ్ క్యాన్సిల్ ఇబ్బందుల నుంచి కస్టమర్లకు విముక్తి లభిస్తుందని చెప్పారు. జీరో కమిషన్ సేవలను అందించడం ద్వారా కస్టమర్లకు, డ్రైవర్లకు లాభదా యకంగా రైడ్‌ఇట్ సేవలందిస్తుందని రవితేజ వివరించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలో రైడ్‌ఇట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, త్వరలోనే రాష్ట్రంలోని మరిన్ని నగరాలకు తమ సేవలను విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం, రైడ్‌ఇట్ కో-ఫౌండర్ సన్నిత మాదల మాట్లాడుతూ, పలు వినూత్నమైన ఫీచర్లతో రైడ్‌ఇట్ సేవలందిస్తుందని పేర్కొన్నారు. రైడ్ సమయంలో డ్రైవర్లకు ఎదురయ్యే వివాదాల పరిష్కారం కోసం లీగల్ సపోర్ట్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైడ్ సమయంలో డ్రైవర్లకు ఎదురయ్యే చట్టపరమైన వివాదాల పరిష్కారం కోసం రైడ్‌ఇట్ ద్వారా నియమించబడిన అడ్వకేట్లు న్యాయ సహాయం అందిస్తారని చెప్పారు. వీటితో పాటు, పెట్ ఫ్రెండ్లీ రైడ్ సదుపాయాన్ని 'రైడ్‌ఇట్'లో ప్రత్యేకంగా పొందుపరిచామని ప్రకటించారు. పెంపుడు జంతువులతో ప్రయాణించాలనుకునే కస్టమర్లకు పెట్ ఫ్రెండ్లీ రైడ్ ఆప్షన్ చాలా ఉపయుక్తంగా ఉంటుందని, పెట్ ఫ్రెండ్లీ రైడ్ ఎంపిక ద్వారా డ్రైవర్ల నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా సునాయాసంగా రైడ్ చేయవచ్చని తెలిపారు. స్కూల్ పిల్లల కోసం సైతం ప్రత్యేక సర్వీసులను అందుబాటులో తెస్తున్నామన్నారు. చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తిగత రైడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని సన్నిత వివరించారు.ఈ హెల్త్ కార్డుల ద్వారా వైద్య చికిత్సల ఖర్చులు, వ్యాధి నిర్ధారణ పరీక్షల చార్జీలు, మందుల ఖరీదుపై 20 శాతం రాయితీ లభిస్తుందని వెల్లడించారు. కస్టమర్లపై ఏ విధమైన అదనపు భారం లేకుండా, డ్రైవర్లకు మరింత ఆదాయం లభించేలా, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రైడ్‌ఇట్ యాప్ రూపుదిద్దుకుందని ప్రశాంతి కొంగర తెలియజేశారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యరక్షణ కవచం

విశాలాంధ్ర-బంటుమిల్లి : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు పట్టించి బిడ్డ ఆరోగ్యానికి రక్షణ కవచాన్ని అందించాలని మల్లేశ్వరం గ్రామ ఆరోగ్య సిబ్బంది సీహెచ్ అరుణకుమారి అన్నారు. బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఘనంగా నిర్వహిస్తున్నా తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మల్లేశ్వరం ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం గర్భిణిలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది సీహెచ్ అరుణ కుమారి మాట్లడుతూ తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి నుంచి కాపాటుందన్నారు. తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు.తల్లిపాలు అధిక రక్తపోటు, మధుమేహం, స్థూల కాయం వచ్చే అవకాశాలను తగ్గిస్తుందన్నారు. తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము, గర్భాశయం, అండాశయలకు కేన్సర్ ప్రమాదాలు సోకవన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని వివరించారు. కార్యక్రమంలో పి నాగేంద్రకుమారి, కె సుజాత, అర్ నాగమణి, సీహెచ్ వెంకటేశ్వరమ్మ, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : బాల, బాలికలలో రక్తహీనతను తగ్గించి పోషకాహార గ్రాహ్యతను పెంచడానికి నులిపురుగుల నిర్మూలన దోహదం చేస్తుందని డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్(వంశీ) బుధవారం అన్నారు. ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల బాలబాలికలకు అవసరమైన డి వార్మింగ్ మాత్రలను మండల వైద్యాధికారులు, ఎంఈఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో యలమర్రు పిహెచ్సి వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, పెదపారుపూడి పిహెచ్సి వైద్యులు డాక్టర్ శ్రావిక, మండల విద్యాశాఖ అధికారి: 2 సురేష్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ అరుణ కుమారి, ఎంపీహెచ్ఇఓ చంద్రశేఖర్, నగేష్, అంకిరెడ్డి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ది బోల్డెస్ట్ బ్లాక్‌ను విడుదల చేసిన నిస్సాన్

విశాలాంధ్ర-విజయవాడ: నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ ఎం ఐ పీ ఎల్) , ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను నేడు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నిస్సాన్ ఇండియా మోటార్స్ డైరెక్టర్ సౌరబ్ వత్స మాట్లాడుతూ ఇది దాని ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్యువి యొక్క అద్భుతమైన మరియు ప్రీమియం, బ్లాక్-థీమ్ వేరియంట్. రూ. 8.30 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధర కలిగిన కురో స్పెషల్ ఎడిషన్ బోల్డెస్ట్ బ్లాక్ ఫిలాసఫీ తో అత్యంత ఆకర్షణీయమైన శైలి , సువేవ్ ఇంటీరియర్ బ్లాక్ థీమ్ మరియు జపనీస్ ఇన్స్పైర్డ్ డిజైన్ సూచనలను కలిగి ఉంటుందని చెప్పారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ను సరసమైన రీతిలో కేవలం రూ. 11,000 చెల్లించి బుకింగ్ చేసుకోవటానికి అందుబాటులో ఉందన్నారు. కస్టమర్లు తమ వాహనాన్ని అధీకృత నిస్సాన్ మోటార్ ఇండియా డీలర్‌షిప్ ద్వారా లేదా అధికారిక నిస్సాన్ మోటార్ ఇండియా వెబ్‌సైట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ నిస్సాన్ డాట్ ఇన్‌ను సందర్శిం చడం ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు అన్నారు. మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ దాని పేరును జపనీస్ పదం 'బ్లాక్' నుండి తీసుకుందని, ఇది అధునాతన విలాసం , జపనీస్ డిజైన్ ఖచ్చితత్వాన్ని వేడుక జరుపుకుంటుందన్నారు. ఈ స్పెషల్ ఎడిషన్ ఒక ప్రత్యేకమైన దృశ్య గుర్తింపును అందిస్తుందని, పూర్తి నల్లటి బాహ్య, లోపలి భాగాలను కలిగి ఉంటుంది. వెలుపల, లోపల ప్రీమియం, గంభీరమైన మరియు ఆకర్షణీయమైన స్టేట్‌మెంట్‌ను చేస్తుంది. కస్టమర్ అనుభవాన్ని మరియు సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ నిస్సాన్ వెబ్‌సైట్‌లో ఫోటోరియలిస్టిక్ విజువల్స్, ఫీచర్ ఇంటరాక్షన్‌లు మరియు సమగ్రమైన ప్రయాణంతో దృశ్యపరంగా ప్రభావవంతమైన 3 డీ కాన్ఫిగరేటర్ ద్వారా అందుబాటులో ఉందని చెప్పారు.

పీ4లో అమరావతి ఐ హాస్పిటల్

విశాలాంధ్ర-విజయవాడ: పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమంలో మేము సైతం అంటూ వ్యక్తిగతంగా కొందరు సంస్థలు పరంగా మరికొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపే దుకు శాయశక్తులా కృషిచేస్తామంటూ నగరంలోని పుష్పాసెంటర్‌లో గల అమరావతి ఐ హాస్పిటల్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. శైలజ కేతినేని కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి ప్రతిజ్ఞా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు పిలుపునకు స్పందించి ప్రతిరోజూ వ్యక్తులు, సంస్థలు కలెక్టరేట్‌ను సందర్శించి.. పీ4లో భాగస్వాములవుతామని ముందుకొస్తున్నారని, పేదలను ఆదుకునేందుకు మానవత్వంతో ముందుకొస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అమరావతి ఐ హాస్పిటల్ బ్రాంచ్ హెడ్ పి.కోటీరత్నం పాల్గొన్నారు.

వరి నాటిన 35 రోజుల్లో కలుపు నిర్మూలించుకోవాలి : డీడీఏ జ్యోతిర్మయి

విశాలాంధ్ర-చల్లపల్లి : వరినాటిన 35 రోజుల్లో కలుపును నిర్మూలించుకోవాలని వ్యవసాయశాఖ డీడీఏ జ్యోతిర్మయి రైతులకు తెలిపారు. చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామంలో బుధవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో వరిపంట సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీడీఏ మాట్లాడుతూ, నాట్లువేసిన మూడు రోజుల్లోపు ఆక్సిడయార్జిల్ లేదా 14,15 రోజులలోపు పైరజోసల్ఫురాన్ లేదా 35 రోజులలోపు 24 డి సోడియం సాల్టలో ఏదో ఒకదానిని పిచికారీ చేసుకోవాలని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి బి.పద్మజ మాట్లాడుతూ రైతులు ఎలుకల నిర్మూలనకు గాను సామూహిక నిర్మూలన చర్యలు చేపట్టడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చున్నారు. చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందని రైతులు వెం టనే సంబంధిత గ్రామ వీఏఏలను సంప్రదించి అర్జీలు అందచేయాలని కోరారు. కార్యక్రమంలో వీఏఏ జి. లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం గురువారం ఉదయం ఆరు గంటలకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతులమీదుగా జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీమంతు క్లబ్ నిర్వహణలో పార్కులో ప్రజల ప్రయోజనార్థం పలువురు దాతల సహకారంతో జిమ్ ఏర్పాటుచేశారు. చల్లపల్లికి చెందిన పారిశ్రామికవేత్త నాయుడు శ్రీధర్ రూ.4 లక్షలు, ప్రముఖులు నాదెళ్ల పూర్ణచంద్రరావు, వేమూరి కృష్ణారావు, మాలెంపాటి కృష్ణ, పాలడుగు రత్నకుమార్లు లక్ష రూ పాయల చొప్పున వితరణగా అందించి ఓపెన్ జిమ్ను ఏర్పాటుచేశారు. వాకింగ్ ట్రాక్ను అభివృద్ధి చేయగా, ఓపెన్ జిమ్ ఏర్పాటుతో పార్కు ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారనుంది.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గన్నవరం : రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం సభ్యులు మరియు పుణ్యా చారిటీస్, చిన అవుటపల్లి సెక్రటరీ రొటేరియన్ జాస్తి విజయ భూషణ్ కుమార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేసరపల్లి శాఖలో దినసరి వేతనంపై అవుట్సోర్సింగ్ ఎంప్లాయిగా పని చేయుచున్న శ్రీదేవి పిల్లల చదువు నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అంద జేశారు. గన్నవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ జీవీ రవిబాబు, కార్యదర్శి రొటేరియన్ కే నాగరాజు పాల్గొన్నారు.

పెద్దాయన (పాటూరు) ఆశీస్సులందుకొన్న కుమార్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మాజీ సర్పంచ్ సంకుల కోటేశ్వరరావు దశదిన కర్మకాండల కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రెండు దశాబ్దాల పాటు నాలుగు సార్లుగా శాసన సభ్యునిగా నిడుమోలు నియోజక వర్గం నుంచి విజేతగా నిలిచిన సిపిఎం పార్టీ నేత పాటూరు రామయ్య ఆశీస్సులు అందుకున్నారు. మొవ్వలోని మండవజానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేశారు. వీరిద్దరితో పాటు పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు ఉప్పులేటి కల్పన, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు స్థానిక తెలుగుదేశం నాయకులు హాజరైనారు. అంతకుముందుగా శాసనసభ్యులు మొవ్వలోని కనకదుర్గఫెర్టిలైజర్స్ ఎరువుల విక్రయకేంద్రాన్ని పరిశీలించి రైతులందరికీ ఎరువులను సక్రమంగా అందించాలని సూచించారు.

రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నుంచి 'మేబి' ఒరిజినల్ సాంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, బ్రాండ్ వారి ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐపీ, యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ వారి సహకారంలో, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ క్రింద ఒక తాజా లైన్-అప్ తో మరలా ముందుకు వచ్చింది. ఇది మెలొడీని, హిప్-హాప్ ను రంగరించే ఒక విలక్షణమైన ఫార్మాట్. పెహ్లే జైసీ బాత్ నహీ, హూడీ, మొహబ్బత్, ఇమ్తిహాన్ వంటి విజయవంతమైన ట్రాక్స్ తర్వాత ఈ ప్లాట్ ఫారం ఇప్పుడు, ఈ సీజన్ లో తన మూడవ ఒరిజనల్, మేబి - అర్మాన్ మలిక్, ఇక్కాల శక్తివంతమైన కొలాబరేషన్ ను తెస్తోంది. పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు హెడ్ ఆఫ్ గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ కార్తిక్ మొహింద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్‌తో మేము, బాలీవుడ్ మెలొడీలను, ఉర్రూతలూగించే హిప్-హాప్ బీట్లతో మేళవించి, నిజంగా లివింగ్ ఇట్ లార్జ్ అనే బ్రాండ్ ఫిలాసఫీని మరింతగా పెంపొందిస్తూ, కొత్త ఉత్కంఠభరితమైన సౌండ్ స్కేప్ తో ఈ అనుభవాన్ని మరింత పెంచేందుకు మేము సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

ఏపీలో లాభాలబాటలో టాటా పవర్

TATA POWER

విశాలాంధ్ర-అమరావతి: భారతదేశంలో అతిపెద్ద నిలువుగా ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సంస్థ అయిన టాటా పవర్, జూన్ 30, 2025తో ముగిసిన మొదటి త్రైమాసికంలో రూ.1,262 కోట్ల (వైఓవై 6% పెరుగుదల) పన్ను తర్వాత లాభాన్ని (ప్యాట్) నివేదించింది. కంపెనీ ఆదాయం రూ.17,464 కోట్లకు (వైఓవై 4% పెరుగుదల) పెరిగింది. అయితే ఈబీఐటీడీఏ క్యూ1 ఎఫ్‌వై26లో రూ.3,930 కోట్లకు (వైఓవై 17%) పెరిగింది. టాటా పవర్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీర్ సిన్హా మాట్లాడుతూ, తాము ఎఫ్‌వై26ని ఉన్నత స్థాయిలో ప్రారంభించామని, అది అన్ని వ్యాపార విభాగాలలో బలమైన పనితీరుతో. క్లీన్ ఎనర్జీ వాల్యూ చైన్ అంతటా ఆవిష్కరణ, స్థాయి, సామర్థ్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నందున, తమ పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియో అంచనాలను మించిపోతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో, టాటా పవర్ పునరుత్పాదక ఇంధన అభివృద్ధిపై పెరుగుతున్న దృష్టిని సారించిందని, ఇది గణనీయమైన వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనేక సౌర విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయని, వాటిలో అనంతపురంలో 100 మెగావాట్లు, పులివెందులలో 5 మెగావాట్లు, 30మెగావాట్లు, కర్నూలులో 70 మెగావాట్లు, 12 మెగావాట్లు ఉన్నాయి. 100 మెగావాట్లు నింబగల్లు పవన విద్యుత్ ప్రాజెక్టు కూడా పనిచేస్తోందన్నారు. 7,000 మెగావాట్లు వరకు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు.

నేడు తాడంకి లో చెరువులు వేలం పాట

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు చెరువులకు బహిరంగ వేలం పాట గురువారం ఉదయం11 గం,,లకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి భవాని తెలిపారు. ఈ సందర్భంగా గంగరాయి చెరువు, రాములక్క చెరువు మంగళవాని చెరువుల ఫలసాయం 2025-26,2026-27, 2027-28 మూడు సంవత్సరాలకు వేలం నిర్వహిస్తున్నాం మని ఆసక్తి కలవారు రూ.10వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చని భవాని తెలిపారు.

భవిత కేంద్రాన్ని సమగ్రశిక్షా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సందర్శన

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లిలోని భవిత కేంద్రాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆర్.కుముదిని సింగ్ బుధ వారం సందర్శించారు. దివ్యా ంగ విద్యార్థులకు అందుతున్న పథకాలు, అలవెన్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులతో తయారు చేయబడిన చాక్పీస్ మేకింగ్, క్రాఫ్ట్ ఐటమ్‌ను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. భవిత సెంటర్కు సంబంధించిన రికార్డు లను, రిజిస్టర్లను పరిశీలించారు. ఏఐఎస్ కో ఆర్డినేటర్ రామ కృష్ణ, టిసిఎస్ పవన్, ఏఈఆర్పీలు ఎస్. లక్ష్మి, కె.గౌరిలు పాల్గొన్నారు.

నేతలు వెలివోలులో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో బుధవారం సుపరిపా లనలో తొలిఅడుగు కార్యక్రమం జరిగింది. 45, 46 బూత్ల పరిధిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. సూపర్సిక్స్ హామీల అమలుదిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందనీ, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరుగుతున్నట్లు నేతలు తెలిపారు. సర్పంచ్ వేములమడ రజిత, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోర్ల శివ, నేతలు మురాల నాగేశ్వరరావు, బొల్లా సత్యనారాయణ, బొల్లా వీరఅభిమన్యు, వాసిరెడ్డి రాకేష్, బొల్లా శ్రీనివాసరావు, కోనేరు శ్రీనివాసరావు, వేములమడ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 6వ రోజు తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని ఈదుల మద్దాల అంగనవాడి కేంద్రం లో, కొర్నిపాడు అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు జి అరుణ కుమారి, ఎం శివ నాగమణిల ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు, చిన్నారులతో బుధవారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ చిన్నారులకు తల్లిపాలు పట్టటం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లులు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం ఆయాగ్రామ వీధు లలో ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ



విశాలాంధ్ర-పెదన : మండల కేంద్రంలో బుధవారం చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏవో సజ్జా జెన్నీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కొరతతో గత 10, 15 రోజులుగా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు యూరియా ను సోసైటీలో అధిక మొత్తంలో అందుబాటులో ఉంచామని అన్నారు. రైతులకు దూరాన్ని తగ్గించడానికి స్థానికంగా ఎరువుల పంపిణీ ప్రారంభించామని ఆమె అన్నారు.